Mr. Speaker :- Very good, I have no objcction. I am prepared to allow time. ఏ విషయం గురించి మీరు డిస్కస్ చేయవలెనని మీ అభిప్రాయం ఉన్నదో నాకు ముందుగా తెలిపితే - then, ofcourse, I will give an opportunity. I will have it consulted with the members of the Business Advisory Committee and then decide. You want discussion in the House, then I will plaee the matter before the Business Advisory Committee meeting and fix time. But I would

like to know before hand the subjects in which you are interested so that I can bring it to the notice of the members of the Business Advisory Committee.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా, ఈ సందర్భంలో ఒక మనవి. Statutory గా మేము అడగకుండానే discuss చేయవలసి యున్నది. State electricity, Government undertaking Act లో it must be considered by the Assembly అని వున్నది.

Mr. Speaker :- That is why, I concede your right. But for me to arrange the business, it must be brought to my notice earlier. That is all.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- మేము యిక్కడ యిచ్చినవి కొన్ని ఉన్నాయి. Service Commission orders పెట్టారు ఇక్కడ.

Mr. Speaker :- Very good. You have brought one matter to my notice. Hon. Sri S. Vemiah is interested in another matter.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- నేను three times అడిగినాను.

Mr. Speaker :- Very good, I will decide about it- the time as to when you are going to have discussion.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- Industrial boards అవన్నీ చాల ఉన్నాయి. ప్రతి తడవ అడుగుతూనే ఉన్నాము. అది పోతూనే ఉన్నది.

Mr. Speaker :- Whatever matters you are interested in, let me know.

GOVERNMENT BILL.

The Andhra Pradesh Societies Registration Bill 1963.

The Minister for Industries (*Sri M. N. Lakshminarasaiah*) :-Sir, with your permission, I beg to move for leave to introduce the Andhra Pradesh Societies Registration Bill, 1963.

Mr. Speaker : Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:-గవర్నమెంటు ఒక policy క్రింద opposition bills ఏవీ అంగీకరించడం లేదు. ఈ సందర్భంలో మేము token గా protest క్రింద oppose చేయదలచు కున్నాము.

Mr. Speaker:-You can vote it down. You can refuse leave; just as they have refused leave to your Bill, you can also refuse leave for their Bill if you have got the power. But unforcunately

శ్రీ తెన్నేటి విశ్వనాధం:- అధ్యక్షా, బిల్లుపేరు ఏమని ఉన్నది.

Mr. Speaker : Andhra Pradesh Societies Registration Bill

శ్రీ తెన్నేటి విశ్వనాధం:-Soceities Registration Act అని centre లో ఒకటి ఉన్నది. దానిని amend చేస్తూ పెడుతున్నారా? లేకపోతే అదే పేరుతో యిక్కడ ఆంధ్రప్రదేశ్‌లో పెడుతున్నారా ? clarification కావాలి. ఒకటే పేరు adopt చేసినట్లయితే చాల confusion వస్తుంది.

Mr. Speaker :-- When the Bill comes before the House for consideration you can discuss all these things.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Societies Registration Bill, 1963.

The mot'on was adopted.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:-State list, concurrent list, centre list అని ఉన్నాయి. పేరులలో confusion రాకూడదు. అందుచేత యిది ఏదోచెపితే సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్:- వారు పెట్టుకున్న పేరు బాగానే ఉన్నది. వారికి బాగానే ఉన్నది. ఆ పేరు పెట్టుకున్నారు కాని అపేరు మీకు బాగుండలేదు. దానికి మేము ఏమి చేస్తాము ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం:- నాకు పేరు బాగుండలేదు. అనే question కాదు. Constitut'on ప్రకారము three lists ఉన్నాయి. ఒకరిది ఒకరు encroach చేయకూడదు. concurrent list అయినట్లయితే amendmen క్రింద రావాలి. State list లోనిది కాదు. ఇది centre list లోనిది. అందుచేత ఆ పేరు ఎలావచ్చింది ? కొంచెం జాగ్రత్త పడవలసిన విషయం కేవలం నామధేయం కోసం కాదు.

STATEMENT.

re : The Price of Rice.

Mr. Speaker ;-Now the Hon'ble Minister for Agriculture will make the statement.

Stl A. Balarami Reddy :–The increase in the price of rice has been agitating the minds of the Hon'ble Members for sometime past. The price of Molagolukulu rice which stood at Rs. 57 . 66 per quintal in January, 1963 gradually rose to Rs. 72 . 50 in September, 1963 and showed a further increase upto Rs 79 in November, 1963 and registered a maxium of Rs. 81 . 50 on 4-12-1963. This latest price per quintal is higher than the price prevailing in December, 1962. The new crop of Molagulukulu paddy will be harvested and will come into market in January, February 1964 in Nellore District. Until then the rice position will be very difficult and unless steps are taken to conserve the limited availabil'ty of rice within the District.

The Government therefore considered that restrictions on movement of rice and paddy on private account outside the Nellore District would go a long way in bring ing down the abnormal price of rice in the district. The Government of India were accordingly addressed to give concurrence to this Government to regulate the movement of rice and paddy outside Nellore district for a short period upto December, 1963. The Government of India have accordingly agreed to issue notification on 16-12-1963 prohibiting with immediate effect the transport of rice or paddy or products of paddy from Nellore District till the end of December, 1963 except in accordance with permits. If the circumstances so warrant, the Government of India will be requested to extend the notification beyond 31-12-1963. The Government of India have also con-

firmed that one thousand tons of Molagulukulu rice have been released from Avadi Godowns at Madras for supply to the fair price shops in Nellore District. Instructions have been issued to the Board of Revenue. Civil Supplies to make necessary arrangements for prohibiting movement of rice or paddy or produc's of paddy from Nellore District with immediate effect.

GOVERNMENT BILL

The Andhra Pradesh Agricultural University Bill 1963 (as reported by the Reygional committee).

శ్రీ వి. విశ్వేశ్వరరావు:- అధ్యక్షా, Agricultural University Bill, Select Commitee Report ప్రవేశ పెడుతూ అమెరికా వారియొక్క డబ్బును ఉపయోగించుకోడానికి కాదు. మన దేశంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోడానికి ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది అని చెప్పారు. రెండు సంవత్సరాల నాడు ప్రవేశ పెట్టడానికి, ఈ నాటికి బిల్లులో ఎంతో మార్పు వచ్చింది. ఆనాడు బిల్లులో తెచ్చిన provision కు, ఈనాడు బిల్లులో ఉన్న provisions కు చాల వ్యత్యాసం ఉన్నది. మన రాష్ట్రంలో 2, 3 సంవత్సరాలుగా చర్చింప బడుతూ ఉన్నది. మొత్తం భారతదేశంలో 4. 5 సంవత్సరాలుగా దీని విషయం చర్చింప బడుతూ ఉన్నది. డా. హన్నాగారు యిచ్చిన blue prints లో గాని, రామచంద్రారెడ్డి గారు యిచ్చిన report లో గాని, Rural University అని పేరు పెట్టాలి. Agriculcural University అని పేరు పెట్టాలి అనే విషయం కాదు. ప్రధానమైన విషయాన్ని స్పష్టికరిస్తూ వచ్చారు. మనదేశంలో జరిగేటటువంటి వ్యవసాయ పరిశోధన గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళడం లేదు. కాలేజీలలో తయారయ్యే విద్యార్థులు book worms

గానే ఉండి పోతున్నారు వారికి practical అనుభవం తక్కువ అవుతున్నది అందువల్ల వ్యవసాయాన్ని పటిష్టవంతంగా చేయాలంటే - వ్యవసాయంలో అనేక మార్పులు ప్రవేశపెట్టవలసిన అవసరం వున్నది. ఎప్పటి కప్పుడు వ్యవసాయంలో వచ్చే మార్పులను రైతాంగానికి అందజేసి వారిని యింకా విద్యావంతులుగా జేసి ఈ అనుభవాన్ని వారు ఉపయోగించుకొని పంటలను అభివృద్ధి చేయడానికి అది ఉపయోగించాలి అనే పద్ధతిలో దీనిని రూపొందించడం జరగాలి. వారందరు యిచ్చినా reports అన్నీ చూస్తే ఒక్కటే అర్థం అవుతున్నది. Rural University అని పేరు పెట్టండి. Agricultural University అని పేరు పెట్టండి. అవి residential university గా ఉండాలి అని ఏ report లో చూసినా చెప్తున్నారు. అమెరికాలో అనేక faculties ఉన్నాయి. అందులో వ్యవసాయానికి ప్రత్యేక ప్రాముఖ్యత యిచ్చారు ఎందువల్ల నంటే ఆ దేశంలో వ్యవసాయదారులు పిల్లలు పెద్దపెద్ద యూనివర్శిటీలకు వెళ్ళి చదువు కోవడానికి అవకాశం లేదు కాబట్టి వారందరు వ్యవసాయం మీదే తమ దృష్టిని కేంద్రీకరించు కోవాలంటే Rural Universities land grant colleges లో వారికి అవకాశం ఉండాలి. అని డా. హన్నాగారి report లో చెప్పడం జరిగింది. రామచంద్రా రెడ్డిగారు యిచ్చిన report లో కూడ చాల స్పష్టంగా చెప్పారు. ఇది Residential University గా ఉండాలి, ఈ Residential University లో College of Agriculture, College of Veterinary, College of Science and Fisheries, college of Home Science, college of Engineering, college of forestry యివన్నీ పెడుతూ, Post graduates courses కొరకు research కూడ దీనిలో పెట్టాలని వారు చెప్పారు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— ఉద్దేశ్యం కూడ అదే. రాజేంద్రనగర్‌లో ఉండే Agriculture college, యితర Agriculture colleges, Veterinary colleges యివన్నీ residential గా చేయాలనేఉద్దేశ్యం.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:- మంత్రిగారి ఉద్దేశ్యం అదే అని చెబుతున్నారు ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో వ్యవసాయ కాలేజీలు మూడు ఉన్నాయి. (1) Hyderabad లో ఉస్మానియా యూనివర్సిటీ క్రింద ఉన్నది. (2) బాపట్లలో ఆంధ్ర యూనివర్సిటికి affiliate చేసిన గవర్నమెంటు కాలేజి ఉన్నది. (3) గవర్నమెంటు management క్రిందే తిరుపతి యూనివర్సిటీకి affiliate చేయబడి ఉన్నది. ఈ మూడు కాలేజీలను, రెండు veterinary colleges ను Home science college వీటన్నిటిని Agriculture University కి affiliated colleges గా తీసుకు రాబోతున్నారు. ఇవి యిప్పటికే ఏదో ఒక University కి affiliate కాబడి ఉన్నాయి. వీటిని ఈ University కి affiliate చేసి Agriculture University అని పేరు పెడతారు అని మంత్రి గారు ఈ బిల్లులో ప్రతిపాదించడం జరుగుతోంది. రాజేంద్ర నగర్ లో ఏర్పాటుచేయు మేయిన్ యూనివర్సిటీని అఫిలియేటెడ్ యూనివర్సిటీ రూపంలో కాకుండా, రెసిడెన్షియల్ యూనివర్సిటీ రూపంలో గనుక ఏర్పాటు చేసినట్లయితే మనం యింకా ఎక్కువగా వ్యవసాయ రంగమునకు సంబంధించి పరిశోధనలు చేసుకొనడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను. మనం చేసే పరిశోధన ఫలితాలు గ్రామసీమలకు వెళ్లాలి. సామర్లకోటలో చెరకుపై పరిశోధనా ఫలితాలు మాత్రం రైతాంగానికి సక్రమంగా అందడంలేదని తెలుస్తున్నది. అదేవిధంగా రాష్ట్రంలో 46 పరిశోధన కేంద్రాలున్నాయి. వివిధ ప్రదేశాలలో, వివిధ సాయిల్స్ కు సంబంధించి వివిధ శీతోష్ణ స్థితులకు అనుగుణంగా యీ పరిశోధనలు జరుగుతున్నాయి. వీటన్నింటిని యూనివర్సిటీ క్రిందకు తీసుకురావడం ద్వారా పరిశోధన ఫలితాలను గ్రామసీమలకు తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తారా లేక యీ అఫిలియేటెడ్ కాలేజిలో విద్యాప్రమాణాన్ని పెంపొందించడానికి ప్రయత్నిస్తారా? యీ అనుమానం కలుగుతున్నది. అందువలన మన రాష్ట్రంలో రెసిడెన్షియల్ యూనివర్సిటీ యొక్క అవసరం ఎంత అయినా యున్నది. దీనివలన వ్యవసాయరంగములో మనం యింకా ముందుకు వెళ్ళడానికి వీలుంటుంది.

నా యీ సూచనలకు అనుగుణంగా బిల్లులో యీ విధమైన మార్పులు చేయవలసిన అవసరమున్నదని మరొకసారి మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తూన్నాను.

ఇదే సందర్భంలో యు. పి. లోని యూనివర్సిటీ విషయం కూడా తీసుకు వచ్చారు. రుద్రపూరులో యీ యునివర్సిటీ పెట్టారు. ఆ యునివర్సిటీ అభివృద్ధి సాగుతున్నది అని చెప్పారు. మన ఉద్యోగులు – డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, డెప్యూటీ సెక్రటరీ, జాయింట్ డైరెక్టర్ మొదలైన వారంతా అక్కడకు వెళ్ళిచూసి వచ్చారు. యు. పి. లో వ్యవసాయమునకు సంబంధించి 20 కాలేజీలున్నాయి. అందులో ఒకటి రెండు తప్ప తక్కిన వాటిని యీ యునివర్శిటీ క్రిందకు తీసుకు రాలేదని, సిలబస్ మొదలైన విషయములకు సంబంధించి మరొక రిపోర్టు యిచ్చారు. దీని పర్యవసాన మేమిటి? ఇందులోని విషయములను మనం జాగ్రత్తగా పరిశీలించి మనం మన బిల్లులో ఏర్పాటు చేసుకొనవలసి వున్నది. పూర్తిగా యీ యునివర్శిటీని అఫిలియేటెడ్ కాలేజిలోని ప్రమాణాన్ని పెంచి వారికోరకు కేంద్రీకరించే విధంగా తయారు చేయగుడదా? ఈ సందర్భంలో యింకొక విషయము కూడా చెప్పాలి. ఈ యునివర్శిటీ క్రింద ఎక్స్టెన్సన్ రీసెర్చి కార్యక్రమాన్ని అమలు జరుపుతామని, ప్రస్తుతానికి దానిని హైదారాబాదు జిల్లాకు పరిమి త్రంచేస్తామని మంత్రిగారు చెప్పారు. దీనికి సంబంధించి వ్యవసాయ డిపార్టుమెంటు విధించివలసిన కార్యక్రమాలు మూడు వుంటాయి. ఒకటి – అడ్మినిస్ట్రేషన్, రెండు–రీసెర్చి, మూడు ఎక్స్టెన్షన్. రేపు యూనివర్శిటీ ప్రారంభించిన తర్వాత దానికి ఎక్స్టెన్షన్ రీసెర్చి కార్యక్రమాలు స్వాధీనంచేస్తే యింకా వ్యవసాయ డిపార్టుమెంటు ఏమి చేయబోవుచున్నది. అప్పుడు అది, ఇది, ఓవర్‌లాప్ అయే ప్రమాదం లేదా? ఇటువంటి ప్రమాదం రాకుండా చూడవలసి వున్నదని మేము ఎంతో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ రెంట్టియొక్క కార్యక్రమాలు ఏమిటో ముందు స్పష్టంగా ఏర్పాటుచేసుకోవాలి. లేకపోయినట్లయితే రెండు ఓవర్‌లాప్ అయి కార్యక్రమ సక్రమంగా సాగకపోయే ప్రమాదమున్న దనే అనుమానం నాకు కలుగుతుంది. సెలెక్టు కమీటీలో దానిపై చర్చ జరిగింది.

హైదారాబాదు సిటిలో ప్రారంభించి ప్రయోగాత్మకంగా దానిని నిర్వహిస్తామని అక్కడ సమాధానం చెప్పడం జరిగింది. ప్రభుత్వం యీ యూనివర్శిటీని త్వరితంగా ఏర్పాటు చేయాలని అదుర్దాగా తీసుకువస్తున్నది. దీనిని ఏర్పాటు చేయడంలో మనకున్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ ఏ కార్యక్రమాలు ఎక్కడ ఎక్కడ ఏవిధంగా చేయాలనేది పూర్తిగా నిర్ణయము కొనసాగించవలసిన అవసరమున్నది. అమెరికాలో కూడ యూనివర్శిటీకి తమ పిల్లలను పంపించేటప్పుడు వారు పూర్తిగా యీ వ్యవసాయ రంగంలో కేంద్రీకరించి. పనిచేసేట్లుగా వారికి ప్రత్యేక సదుపాయాలన్నీ కలుగచేస్తారనితెలుస్తున్నది. యూనివర్శిటీలో తర్ఫీదుపొందేవారు పూర్తిగా తమశిక్షణను, శక్తిని, అనుభవాన్ని వ్యవసాయముయొక్క అభివృద్ధికొరకే వినియోగించేట్లుగా చేస్తారని చెప్పడం జరుగుతున్నది. అయితే ఆ విధంగా తమ జీవితాన్ని, శక్తిని, అనుభవాన్ని వ్యవసాయం యొక్క అభివృద్ధికే వినియోగించ దలచుకున్నవారికి మన యీ యూనివర్శిటీలో ప్రభుత్వం యివ్వబోయే అవకాశాలు ఏమిటి? ఈ బిల్లులో ఆ విషయాలేవీ స్పష్టంగా చెప్పలేదు. యూనివర్శిటీలోవుండే అధ్యాపకులు, విద్యార్థులు, యితరులు పరిశోధనలు చేస్తారు. ఆ పరిశోధనలో వారు భాగస్థులుగా వుంటారని చెప్పడమేతప్ప వారు పూర్తిగా తమ జీవితాన్ని వ్యవసాయంయొక్క అభివృద్ధికొరకే వినియోగిస్తున్నప్పుడు వారికి ప్రభుత్వం కల్పించే అవకాశాలేమిటో స్పష్టంగా ఏమీ చెప్పడం లేదు. అందువలన, దీనిని రెసిడెన్షియల్ యూనివర్శిటీగా తీసుకురావడం అవసరమని, లేకపోతే దీనికి భవిష్యత్తు వుండడం కష్టమని, అఫిలియేటెడ్ కాలేజీలలోని ప్రమాణం పెరగడానికి ప్రధానమైనదిగా మాత్రమే తయారయ్యే అవకాశమున్నదని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇదే సందర్భంలో ప్రభుత్వం యీ కాలేజీలు సక్రమంగా పనిచేయడం లేదని, వ్యవసాయాభివృద్ధికి, విద్యాప్రమాణాన్ని పెంచడానికి పూనుకొనడంలేదని చెప్పింది. ఈ సందర్భంలోనే ఆంధ్ర, తిరుపతి వెంకటేశ్వర యూనివర్శిటీల

వైస్ ఛాన్సిలర్స్ రావడం జరిగింది. ఈ యూనివర్శిటీపై వారి అభిప్రాయాలు ఎలా వున్నా, వారు ఒక విషయంమాత్రం చెప్పారు. వ్యవసాయ కాలేజీలకు ప్రభుత్వం తగినంత డబ్బు అందజేయకపోవడంవల్ల అక్కడ తగు పరిశోధనలు జరగడంలేదు. అందువలన వ్యవసాయ కాలేజీలలో అభివృద్ధి జరగడంలేదని వారు చాలా స్పష్టంగా చెప్పారు. కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెటులో వాటి మొత్తాలను పెంచడం, దీనిని రెసిడెన్సియల్ యూనివర్శిటీగా ఏర్పాటుచేయడంవలన ఎక్కువ అభివృద్ధిని సాధించడానికి వీలుంటుంది. ఆ విధంగా కాకుండా, కేంద్రంనుండి వచ్చే కోటి రూపాయల కొరకే యీ యూనివర్శిటీని మనం ఏర్పాటుచేస్తున్నామనే పద్ధతిలో వుండడానికి వీల్లేదు. ఆ విషయం దృష్టిలో వుంచుకుని దానిని రెసిడెన్షియల్ యూనివర్శిటీగా ఏర్పాటు చేయడానికి మంత్రిగారు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

Rural University ఎందుకు తేలేదంటే rural problems చాల వుంటాయి. వీటన్నిటిని తీసుకోడానికి తగినంత డబ్బులేదు. కాబట్టి తీసుకోలేదని మంత్రిగారు చెప్పారు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—డబ్బులేదని చెప్పలేదు. అనేక గ్రామాలకు సంబంధించిన సమస్యలు యిందులో తెచ్చిపెట్టితే unwieldy అయి పోతుందని, ఆ కారణంచేతనే divide చేస్తున్నామని చెప్పాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—Unwieldy అయిపోతుందనే కారణంతో తీసుకు రాలేదన్నారు. గ్రామసీమలకు రిసెర్చి వెళ్ళాలంటే, వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే అన్నింటిని mechanise చేయవలసివుంది. చిన్నచిన్న dusters, sprayers, tractors, మరనాగళ్ళు ఉపయోగిస్తున్నాము. Oil engines, electric motors ఉపయోగిస్తున్నాము; Co-operative farms గాని, Collective frams గాని పెట్టాలని, వాటికి తగిన సిబ్బంది తయారుచేయాలని అనుకొంటున్నాము. మనకు చిన్నచిన్న యంత్రాల మెకానిజంకూడ తెలియుటలేదు. గ్రామాలలో కొన్ని

తరుణాలలోనే వ్యవసాయపు పనులుంటాయి. మిగతా సమయంలో ఉపవృత్తులు కల్పించి గ్రామజీవితాన్ని అభివృద్ధి చేయడానికి అవకాశంవుంది. చిన్న వ్యవసాయ ఇంజనీరింగు కళాశాల స్థాపించవలసిన అవసరంవుంది. అప్పుడు వీటిని Co-ordinate చేయడానికి తగిన పరిస్థితులు వస్తాయి. అలాకాకుండా, యిదివేరు, అది వేరు అని compartmental గా చేస్తే ప్రయోజనం లేదు. మంత్రిగారికి కూడ అనుభవం వుండనుకుంటాను. అనేక గ్రామాలలో dusters లేక, dusters వుండికూడ చిన్నచిన్న మరమ్మతులు చేతకాక ఉపయోగం లేకుండా పోతున్నాయి. చిన్నచిన్న మరసాగళ్లున్నాయి. తగిన యంత్రాలు లేక అవకాశం లేకుండా పోతోంది. గ్రామసీమలలో పనివారున్నారు, వారికి తగిన వృత్తులు లేవు. వ్యవసాయానికి సంబంధించి allied subjects తో ఒక ఇంజనీరింగు కాలేజి కూడ పెట్టి పరిశోధన జరిపితే యీ residential university వల్ల ఫలితం పొందుతామని, యిది మనలను ముందుకు తీసుకు పోడానికి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

University composition వున్నది. యూనివర్శిటీకి Sovereign body 'senate' అనేది మాకు అలవాటులో ఉంది. ఈ బిల్లులో మాత్రం 'మేనేజి మెంటు బోర్డు' అని పెట్టారు. ఇది అమెరికన్ పాట్రన్ అని తెలుస్తోంది. మన యూనివర్శిటీలలో ఎక్కడా Comptroller లేడు. Registrar, అతనికి సహాయంగా వుండడానికి, accountant గా Deputy Registrar ఉంటు న్నారు. కాని యిందులో ఒకటి Board of Management, రెండు వైస్-ఛాన్సలరు క్రింద అధికారి Comptroller అని పెట్టారు. ఆయనే financial management చేస్తాడన్నారు. ఈ రెండూ చూచినప్పుడు అమెరికా దిగుమతి యిందులో తప్పకుండా వుంది అని బోధపడుతోంది. మంత్రిగారు అమెరికాయే కాదు, ఏదేశం సహాయం చేసినా తీసుకుంటాము, తప్పులేదని చెప్పవచ్చు. సహాయం యిస్తుంటే తీసుకోవద్దని మేము చెప్పడంలేదు. అమెరికావారి సహాయం గురించి

ప్రసాద్‌గారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, యింకా చాలామంది మిత్రులుకూడ చెప్పారు. మొదటిలో Ford Foundation క్రిందవున్న డబ్బు యిస్తామన్నారు. T. C. M. డబ్బు యిస్తామన్నారు. ఈనాడు 'డబ్బు యివ్వము, పుస్తకాలు మాత్రం యిస్తాము' అంటున్నారు. ఆ దేశంలో వారికి అనుకూలంగా ఉండే పుస్తకాలు చాలా యిస్తారు. అవి చదివి అభివృద్ధి చెందవచ్చు. కాదని నేను చెప్పడంలేదు. వారి ఉద్యోగస్తులకు కట్టించిన యిళ్లు మనకు యిస్తారట. వారి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి, ఆ బిల్డింగులు మనం కట్టించుకోలేని పరిస్థితిలో లేము. వారి ఉద్యోగస్థులను teaching staff గా పంపిస్తారట. చాల కాలేజీలలో వారి ఉపాధ్యాయులు రావడం........

శ్రీ ఎ. బలరామిరెడ్డి :- Teaching staff కాదు, advisors.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :- Advisors వస్తారట. ఇది యింకొక విచిత్రం. మన వ్యవసాయ పరిస్థితి, మన శీతోష్ణస్థితి, మన soil తెలిసిన యిక్కడి అడ్వయిజర్స్ కాకుండా, అమెరికాలో ఆ economy లో తర్ఫీదు పొందినవారు యిక్కడకు వచ్చి యిచ్చే advice ఏమిటో మీరే ఆలోచించాలి. ఆ advisors వచ్చిన తరువాత వారు గొప్పవారా, మన వైస్ - ఛాన్సలరు గొప్పవాడా, రిజిస్ట్రారు గొప్పవాడా అనే complex రావడం జరుగుతుంది కాని administration సక్రమంగా జరగడానికి, మన ఉపాధ్యాయులలో confidence పెరిగి అభివృద్ధి చెందడానికి ఉపయోగపడదని నేను స్పష్టంగా చెప్పగలను. మన దేశంలో వాతావరణానికి, ఆర్థికస్థితికి, తగినట్లు వారి మనోప్రవర్తన వుండడం లేదని చర్చ ప్రారంభించిన శ్రీ కృష్ణగారు చెప్పారు. వారి economy కి, మన economy కి పూర్తిగా వ్యత్యాసంవుంది. మనది Socialist mode of economy. ఆ వ్యవసాయానికి సంబంధించినవారు యిక్కడ యిచ్చే advice ఎంతవరకు ఉపయోగపడుతుందో ఆలోచించుకోవలసి వుంటుంది. రాజకీయంగా వారి advice ఎంతవరకు ఉపయోగపడుతుందో ఆలోచించాలి. వారిచ్చే advice మంచిదైతే,

తీసుకోవద్దు అని నేను చెప్పడంలేదు. వారినుంచి మనకు వచ్చే ఆర్థిక సహాయం లేదని స్పష్టంగా అర్థమవుతోంది. వారు చెప్పే పద్ధతిలో ప్రారంభించవలసిన అవసరం ఎక్కువగా లేదని తెలుస్తోంది. మనం అమెరికన్ మోడల్ పెట్టుకుని చేసుకోనక్కరలేదు. మనకు 'Senate' అనే పదంవుంది. దానినెందుకు విడిచి పెట్టాలో తెలియడంలేదు. ఆంథోనీరెడ్డిగారు ప్రపంచమంతటా ఒకటే వుందని, అమెరికన్ పద్ధతి ఒకటే వుందనీ చెప్పారు. 200 సంవత్సరాలపాటు వుండి మనలో జీర్ణించుకు పోయిన ఒక పద్ధతి వుంది. దానిని విడిచిపెట్టి - సెనేటు, వైస్ - చాన్సలరు, రిజిస్ట్రారు - అనేవి విడిచిపెట్టి అమెరికానుంచి Board of Management అని, Comptrollerd అనితేవడం న్యాయంగా వుండదని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. ఇది పూర్తిగా అమెరికా mode అనడంలో సందేహం లేదు. వారినుంచి వచ్చే ఆర్థిక సంపదలేదు, దాని Composition విషయంలో రెండు సంవత్సరాల నాడు ప్రవేశపెట్టిన బిల్లుకూ దీనికీ వ్యత్యాసం ఉంది. రెండు సంవత్సరాలు ఆగడం వల్ల యిన్ని మంచి ఫలితాలు వచ్చాయని నా అభిప్రాయం. ఆనాటి బిల్లులో మంత్రి గారే Chairman of the Board అన్నారు. వ్యవసాయశాఖ సెక్రటరీ, అగ్రికల్చరు డైరెక్టరు అందులో members గా వుంటారన్నారు. ఈనాడు అది పోయింది. అందుకు సంతోషించాలి. రామగోపాలరెడ్డిగారు ఆలస్యమైపోతోం దన్నారు. ఆలస్యం అయినాగాని, లోతుగా పరిశీలించినందువల్ల ప్రభుత్వంయొక్క ఉపాంగంగా కాకుండా అగ్రికల్చరల్ - రెసిడెన్షియల్ యూనివర్సిటీ అనే వాతావరణం సృష్టించుకో గలిగాము. ఫలితం పొందడానికి ఆధారం కనిపిస్తోందని చెప్పడంలో సందేహం లేదు మంత్రిగారు అధ్యక్షులుగా వుండి, వ్యవసాయశాఖ సెక్రటరీ, డైరెక్టరు సభ్యులుగా వుంటే యిక్కడ చేసినదే అక్కడ చేయడానికి అవకాశం ఉండేది. అట్లా అయితే యిది another limb of the Government అయ్యేది. ఈ రెండు సంవత్సరాలు ఆగడంవల్ల అటువంటిది పోయింది. బోర్డు చైర్మను non-officials నుంచి ఎన్నుకోబడతారని యిందులో వుంది. ఇందులో 19 మంది directors అన్నారు. అది రీజినలు కమిటీలో 20 మందికి పెంచడం

అయింది. ఆ 20 మందిలో 12 మంది nominate చేయబడతారు. 8 మంది మాత్రమే ఎన్నుకో బడతారు. ఆ 8 మందిలోను 6 మంది శాసనసభ, కౌన్సిలు ద్వారా వస్తారు. ఇద్దరు మాత్రమే సరాసరి ఎన్నికలలో వస్తారని స్పష్టంగా తెలుస్తోంది. ఎన్నుకోబడే వారికంటే 1 1/2 రెట్లు మంది nominated members అవుతారు. మంత్రిగారు 'ఒకరిని తీసేయమన్నారు. తీసేసినా పెద్ద మార్పు వుండదు' అని చెప్పారు. నా అభిప్రాయంలో nominated members ను ఎంతమందిని తగ్గిస్తే అంతమంచిది. గవర్నమెంటు డిపార్టుమెంటల్ హెడ్స్ యింతమంది వుండవలసిన అవసరం లేదని జాయింటు సెలక్టు కమిటీలో చెప్పాను. అందరి అభిప్రాయంకూడ అదే. ప్రభుత్వ యూనివర్శిటీ అయినప్పుడు యింతమంది అందులో వుండవలసిన అవసరంలేదు. వ్యవసాయశాఖ గురించిగాని, అక్కడ జరిగే పరిశోధనల గురించిగాని ప్రభుత్వాన్ని అడిగినప్పుడు ఎప్పటికప్పుడు సమాధానం యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. మనం ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్శిటీలకు గ్రాంట్సు ప్రతిసంవత్సరం 6 లక్షలు, 7 లక్షలు యిస్తున్నాము. కాని వాటి గురించి యిక్కడ అడిగితే అవి autonomous bodies ఏమీ చేయలేము అని ప్రభుత్వం నిస్సహాయతను ప్రకటిస్తోంది. మేము advice యిస్తాము గాని, అమలుచేసేది వారే. వారు చేయకపోతే మేము ఏమీ చేయలేము అంటున్నారు. ఆడపిల్లలు Matric examination కు appear కావడానికి కూడ rules relax చేయాలంటే వెంకటేశ్వర యూనివర్శిటీ వారు అంగీకరించడంలేదు. మేము ఏమీ చేయలేక పోతున్నాము అన్నారు. 1 1/2 కోట్ల రూపాయల ఖర్చుతో - యింతపెద్ద యూనివర్శిటీలలో 4 మంది శాసనసభ్యులే వుంటే సరిపోదు. మొట్టమొదటి బిల్లులో రెండు అని పెట్టారు. Select Committee లో పెరిగింది. మంత్రిగారు తిరిగి ఆలోచించి 9 వరకు చేస్తారని ఆశిస్తున్నాను. ఈయూనివర్శిటీలోనికి జిల్లా పరిషత్తుల నుంచి నామినేషన్లు ఉంటాయని చెప్పారు. వారు ఎన్నుకోవడానికి అవకాశం వున్నప్పటికి అక్కడ కూడా నామినేషన్లే పెట్టారు. ఎన్నికల పద్ధతిలో ఏర్పాటు చేయడానికి వీలున్న సంద

ర్పాలలో కూడా నామినేషన్లు పెట్టడం న్యాయం కాదు. ఈ యూనివర్సిటీ స్థాపించి నప్పుడు అన్ని వేపుల నుండి కూడా వచ్చిన అవసరం ఉంది. ఎన్నికా ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండాలని కనీసం ఈ మండలినైనా శాసనసభ నుండి తీసుకుంటే composition మార్చడానికి అవకాశం ఉంటుందని ఆ విధంగా ప్రతినిధిత్వం కల్పించాలని కోరుతున్నాను. ఇంకొక ముఖ్యమైన రెండు విషయాలున్నాయి. యూనివర్సిటీ కార్యక్రమంలో మార్పు తీసుకురావాలి. గవర్నింగ్ బాడీ composition లో మార్పు తీసుకువస్తేనే ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది. యూనివర్సిటీ పనులు ఏమిటో స్పష్టంగా ఉండాలి. ఒకరు మాట్లాడుతూ ఈ యూనివర్సిటీ వల్ల వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని compost pits ఎక్కువగా డెవలప్ చేయవచ్చునని అన్నారు. ఈ యూనివర్సిటీ ఏర్పాటు వల్ల Director of Agriculture కు ఉండే అధికారాలలో వచ్చే మార్పు ఏమిటో చెప్పాలి. ప్రారంభంలో హైదరాబాదు జిల్లాలోని extension కార్యక్రమమే తీసుకుంటామని బిల్లులోనే చెప్పారు. Extension కార్యక్రమం అంటే ఎరువులు సప్లయి చేయడం, విత్తనాలు సప్లయి చేయడం దీని క్రిందకే వస్తుందని సందేహించవలసిన అవసరం ఉంది. యూనివర్సిటీ చేయవలసిన విధులు ఏమిటో స్పష్టంగా నిర్వచనం ఉండాలి అదే విధంగా Director of Agriculture విషయమైకూడ స్పష్టీకరణ ఉండాలి. వ్యవసాయశాఖ క్రింద ఒకే administration వుంటుందా, లేక వ్యవసాయ శాఖ ఒకటి, వేరుగా యూనివర్సిటీ క్రింద ఒకటి వుంటుందా అనేది స్పష్టంగా లేకపోతే చాలా ఇబ్బందిగా వుంటుందని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. వ్యవసాయం అభివృద్ధి చేయడానికి ఈ యూనివర్సిటీ అవసరమని భావిస్తున్నామని వారు చెప్పారు. ఇతర రాష్ట్రాలలో కూడా ఇటువంటి యూనివర్సిటీలు ఇప్పుడిప్పుడే ప్రారంభించారు. వాటి అనుభవాలు మనకు ఇంకా అందుబాటులోనికి రాలేదు. మన రాష్ట్రంలో కూడా రెండు సంవత్సరాలు ఆగేసరికి బిల్లులో అనేక మార్పులు వచ్చాయి. దానికి ఒక విధమైన స్వరూపం ఇవ్వడానికి ప్రయత్నము చేసారు.

రైతాంగం ఈ నాడు ప్రభుత్వం వైపు ఏంతో ఆశతో చూస్తున్నారు. రాష్ట్రంలో పండే పంట నాటికి నేటికి తగ్గిపోతోంది. మంత్రిగారు పెరుగుతోందని చెప్ప వచ్చును. కాని per acre yield తగ్గి పోతోందనే చెప్పవలసి ఉన్నది. నేను రైతునే. మెట్ట ప్రాంతాలలోను, మాగాణి ప్రాంతాలలోను కూడా నాకు వ్యవసాయం ఉన్నది. పండిస్తున్నాను. మురుగు వసరులు సరిగా లేక పోవడం కారణం కావచ్చును, తెగుళ్ళు కారణం కావచ్చును. కారణమేదైనా, ఎకరానికి రెండు నుంచి అయిదు బస్తాల వరకు నష్టపోతున్నామంటే అతిశయోక్తి కాదు. ఇందుకు తగిన సైన్సు మన ప్రభుత్వం కాని కేంద్ర ప్రభుత్వం కాని రెండు, మూడు సంవత్సరాలుగా తయారు చేయలేక పోతున్నారంటే అతిశయోక్తి కాదు. seed farms, పరిశోధనా కేంద్రాలు పెట్టారు. ఆయా ప్రాంతాలలో వుండే వాతావర ణాన్ని తెగుళ్ళను తట్టుకోగలిగిన విత్తనాలు వచ్చేటట్లుగా పరిశోధనలు జరగడం లేదు. ఏదైనా ఒక పరిశోధన ఒకవేళ జరిగినా అది వ్యాప్తి చెందడం లేదని చెప్పాలి. ఈ యూనివర్సిటీని అభివృద్ధి చేస్తామని మంత్రి గారు అంటున్నారు. ఇదివరకు వ్యవసాయ శాఖ కొన్ని కోట్లు ఖర్చుచేసి పరిశోధన చేసి పొందిన ఫలి తాలను ప్రజలు చూచిన తరువాత అక్కడకు వెళ్ళడానికే భయపడుతున్నారు. వారు నవ్వవచ్చును కాని అటువంటి అభిప్రాయం కలుగ జేయవద్దు. కృష్ణా జిల్లా లో కొన్ని seed farms వున్నాయి. వాటికి అయ్యేఖర్చు కాని వచ్చేఫలితాలుకాని చూస్తే ఏ ప్రభుత్వం వాటిని భరించలేదని వాటిని ఎంత త్వరగా మానివేస్తే అంత మంచిదని ఆ చుట్టు ప్రక్కల వుండే రైతుల అభిప్రాయం. లెక్కలతో ఇస్తాను. మంత్రిగారి వద్ద యింకా లెక్కలు వుంటాయి. వారు పరిశీలిస్తే స్పష్టంగా బోధ పడుతుంది. అటువంటి యూనివర్సిటీ కాకుండా పరిశోధనా ఫలితాలు ఎప్పటి కప్పుడు గ్రామ సీమలకు వెళ్ళడానికి తగిన పద్ధతిలో channel ఏర్పాటు చేయా లని అట్లా చేయక పోతే రైతులు దాని ఫలితాలను పొందలేరని చెబుతున్నాను. Home science ను కూడ ఇందులో చేరుస్తున్నారు. అందులో స్టూడెంట్సు ఏ 40 మందో ఉంటారేమో. అన్ని చోట్ల కలుపుతున్నారు కాబట్టి ఇక్కడ కలుపు

తున్నారా? దాని వల్ల వ్యవసాయానికి విస్తరణ కార్యక్రమానికి ఏమైనా ఉపయోగం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోందా? నాకు తెలియడం లేదు. ఇప్పుడు కూడ ఏదో ఒక యూనివర్శిటీకి affiliate కాబడి నిర్వహణ జరుగుతూనే ఉంది. ఇట్లా దానిని కలపడం వల్ల వచ్చే ఫలితాలు ఏమిటో గమనించాలి. దానివల్ల ఇవి మెరుగు పడతాయా, లేక ఇంకా కుంచించ బడతాయా చర్చించాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. Fisheries develop చేయ డానికి higher studies మన రాష్ట్రంలో లేవు. కాకినాడలో పాలిటెక్నిక్ కాలేజిలో ఒక కోర్సు ఉన్నది. అంతకు మించి ఇతర విధాలుగా అభివృద్ధి చేయడానికి higher studies లేవు. అటువంటివి అవసరం. అవి లేక పోవడం వల్ల రాష్ట్రంలో ఎంత deep see coast వున్నా, ఎన్నో నదులున్నా, ఎంతో డెవలప్‌మెంటుకు అవకాశం వున్నా, సద్వినియోగం చేసుకోలేక పోతున్నాము. అటువంటి కాలేజీని కూడా ఈ యూనివర్శిటీ క్రింద ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— అధ్యక్షా, ఈ చర్చలో అనేకమంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు. కొన్ని చక్కని సలహాలు ఇచ్చారు. అమెరికన్ పాటరన్ తెచ్చి మన దేశంలో trans plant చేస్తున్నారు, అమెరికావారు ఇచ్చే డబ్బుకు మన వ్యవసాయ విధానాన్ని వారికి అమ్మేస్తున్నారనే ధోరణిలో ఈ బిల్లుకు వ్యతిరేకంగా విమర్శచేస్తూ కొంతమంది సభ్యులు మాట్లాడారు. ఇది న్యాయమైన విమర్శ కాదని నేను మనవిచేస్తున్నాను. వారు ఇచ్చే డబ్బుకు వారు కోరిన ప్రకారం యూనివర్శిటీ పెట్టడం మన ఉద్దేశంకాదు. ఇటువంటి విమర్శ మన దేశానికి మన అందరికి అగౌరవమని మనవిచేస్తున్నాను. మన విదేశాంగ విధానమే చూసుకోండి, మనం డబ్బుకే ఆశపడివుంటే అది మరొక విధంగా ఉండి ఉండేది. మన దేశానికి మన వ్యవసాయానికి ఏదిమేలో చర్చించి ఈ యూనివర్శిటీని స్థాపించదలచుకున్నాము. కాని వారు ఇచ్చే డబ్బుతోనే బాగుపడిపోతామనికాని నాలుగు కళాశాలలు open చేసుకుంటేనే అంతా అయిపోతుందనికాని— అటువంటి విమర్శ న్యాయమైనది కాదని

మరొకమారు మనవిచేస్తున్నాను. ఇప్పుడు విశ్వేశ్వరరావుగారు మాట్లాడుతూ ఈ యూనివర్శిటీ స్థాపన తరువాత అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు ఏమీ పనిలేకుండా పోతుందని ఒక వాదన చెప్పారు. అసలు ఈ యూనివర్శిటీ ....

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, పనిలేకుండా పోతుంది అనికాదు. Overlapping వుంది. దానిని స్పష్టీకరించవలసిన అవసరమున్నది. లేకపోతే ముందుముందు ఇబ్బందులకు గురి అవుతామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— Overlapping తీసివేయాలనే ఉద్దేశముతోనే ముందుకు పోతున్నాము. దానిని సాధించగలుగుతామని ఆశిస్తున్నాను. ఇప్పుడు అగ్రికల్చర్ డిపార్టుమెంటును తీసుకోండి, అగ్రికల్చర్‌కు సంబంధించి సర్వము ఈ డిపార్టుమెంటులోవున్నవి. Agricultural extention, Agricultural education, Agricultural research, మంచి seed ని ఉత్పత్తి చేయడము, plant protection ఇవ్వడము, soil conservation ఇవ్వడము, అగ్రికల్చరిస్టుకు కావలసిన విత్తనాలు, ఎరువులు ఇవ్వడము ఇవన్నీ ఒకే డిపార్టుమెంటుక్రింద పనిచేస్తున్నవి. ఇదేప్రకారముగా ముందుకుపోతే ఎక్కువగా ఫలితాలను సాధించగలమా? లేకపోతే production అనేదానిని ఒక agency కి అప్పగించి, ఇప్పుడున్న అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు కేవలము production target ని ఇచ్చి ఇన్ని సంవత్సరాలలో ఇంత production ని అభివృద్ధిచేయాలనిచెప్పి, research education కి సంబంధించిన extension వేరే యూనివర్శిటీ క్రిందకు మార్చి indirectగా agricultural production కి దోహదముచేసే విధముగా టెక్నిక్ evolve చేయాలని వారికి చెప్పడం అన్యాయమా అనేది -

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— Extension అంటే exact గా అర్థము ఏమిటి? Extension అంటే ఏ work, research అంటే అర్థమువు

తోంది. Research and extension అంటున్నాము. ఎరువులు distribution దగ్గరనుంచి. V. L. Ws Control దగ్గరనుంచి అన్నీ involve అయి వున్నవి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— ఇప్పుడు పంచాయతి సమితులలో Agricultural Extension Officers వున్నారు. వారు technical knowledge ని గ్రామాలకుపోయి రైతులకు చెప్పేదే కాకుండా వారిని కేవలము వ్యాపారస్థులుగా మార్చివేశారని, ఎరువులు అమ్ముకొనడం సరిపోతుందని సభ్యులు చేసిన విమర్శ అందరికి తెలిసిన విషయమే. ఇప్పుడు అగ్రికల్చర్ యూనివర్శిటీ క్రింద లభించిన extension అధికారు ఎవరైతే గ్రామాలలోవుండి కాలేజీలకు పోయి చదువుకొనేదానికి వీలులేదో, ఎవరైతే పుస్తకాలుచూసి latest techniques అర్థముచేసుకొనేదానికి వీలులేకుండా వుంటుందో అటువంటివారిని educate చేయడానికి ఉపయోగ పడుతుంది Agricultural Research station లో evolve చేసిన latest techniques ని తీసుకొనిపోయి గ్రామాలలో చెప్పేదానికి మాత్రమే ఈ యూనివర్శిటీక్రింద extension పనిచేస్తుంది అని మనవి చేస్తున్నాను. మన బిల్లులో ముఖ్యముగా హైదరాబాదులో మనము ఆశించిన extension కేవలము అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు సంబంధించినది, అగ్రికల్చర్ టెక్నిక్‌కి సంబంధించినవి అని మనవి చేస్తున్నాను. వారికి తిరిగి ఈ వ్యాపారము చేసే విషయము అప్పగించబోయేది లేదని మనవి చేస్తున్నాను, అంతేకాదు ఇతర దేశాలలో pure seed ని అగ్రికల్చర్ డిపార్టుమెంటు ఉత్పత్తి చేయడములేదు. అమెరికాలో చూడండి, ఎక్కడైనా చూడండి అక్కడ కో ఆపరేటివ్ సంస్థలు, అనేక Private Bodies pure seed ని develop చేసి అది ఒక వ్యాపారముగా చేశారు. కేవలము ఆ బ్రాండు చూడగానే రైతులు ఇది మంచిది అని తృప్తి కల్గితే అటువంటి విత్తనాలను తీసుకొనిపోయి వేసుకొంటున్నారు. అదే విధముగా ఎరువులు, అదేవిధముగా ఇతర వస్తువులు కూడ. మన దేశములో అటువంటి

కోపరేటివ్ సంస్థలు కాని, private bodies కాని develop కాలేదు. మంచి విత్తనాలు, మంచి ఎరువులు సప్లయి చేసే service functions alternative సంస్థలు develop కానిదే extension officers దగ్గరనుంచి transfer చేయలేము అనే ఉద్దేశముతో పంచాయతీ సమితులలో వున్న extension ఆఫీసర్సును ఏ విధముగా మార్చకుండా ఈ అగ్రికల్చర్ యూనివర్శిటీకి సంబంధించిన వారు evolve చేసిన techniques ని ఆయా ప్రాంతాలలో వున్న రైతులకు తీసుకొనిపోయి వాటితో రైతులకు సంబంధము, పరిచయము కలిగేటట్లుగా చేసేదే దీని ముఖ్య ఉద్దేశ్యమని మనవి చేస్తున్నాను. అమెరికాలో capital system వుంది. అక్కడ అగ్రికల్చర్ అంతా ....

శ్రీ టి. నాగిరెడ్డి:- Seed farms అన్నీ ప్రైవేటు సంస్థల ద్వారా develop అయినవి కాబట్టి అక్కడ నుంచి కొనుక్కునే అలవాటు వుంది అన్నారు. మన దేశములో అదిలేదు. ఇప్పుడు ఈ యూనివర్శిటీని పెట్టడము వల్ల, ఇలాంటి seed farms ద్వారా seeds ని సప్లయి చేయడానికి ఏ మాత్రము ఉపయోగ పడుతుంది అని నా ప్రశ్న.

That subject came up for execution now. In what form is the seed farm going to be related to the Agricultural university? Or if it is not going to be related, then the present Agricultural Department is going to take up that job into its hands, which it is trying to do already.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:- Agriculture Department is already doing it. ఇప్పుడు ఈ pure seed ని ఉత్పత్తి చేసే భారము ఈ యూనివర్శిటీపైన పెట్టదలచుకోలేదు. అగ్రికల్చర్ డిపార్టుమెంటుక్రిందనేవుంటుంది. మనకు అనేక seed farms వున్నవి. దానిలో నష్టము వస్తోందని విమర్శ

చేశారు. నష్టము వచ్చే అనేక farms ని మూసి వేశాము. వాటిని కూడ commercial మంచి చేసే ప్రయత్నము చేస్తున్నాము. పెద్ద ఫారమ్స్‌ని తీసుకొని వచ్చి అక్కడ కావలసిన విత్తనాలను ఉత్పత్తి చేసి రైతులకు యిస్తే కావలసిన విత్తనాలను ఉత్పత్తి చేసుకొంటారనే ఉద్దేశము. Agriculture depaitment నుంచి ఈ extension, research, education ఈ భారాన్ని కొంతవరకు తగ్గిస్తే వారికి వున్న బాధ్యతలను చక్కగా నెరవేర్చుకో గలరనే ఉద్దేశము. ఈ అగ్రికల్చరల్ యూనివర్శిటీ స్థాపన యొక్క ఆలోచన ప్రభుత్వానికి కల్గించినదని మనవి చేస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.-Extension కార్య క్రమాలు అంటే ఏమి చేస్తారు ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:-చాల విపులముగా మనవి చేశాను అనుకొంటాను. ప్రస్తుతము వున్న Extension Officers లో ఏమీ మార్పులేదు. వారికి dual responsibility వుంది. ఒక విధముగా regulatory functions చేస్తూ extension work కూడ educational aspect కి సంబంధించిన పనికూడ చేస్తున్నారు. గ్రాడ్యుయేట్స్ గురించి విమర్శ చేశారు. గ్రాడ్యుయేట్స్‌కి latest techniques తెలియవు. ఏదో theoretical గా చదువుకొని కళాశాలల నుంచి బయటకు వచ్చారని చెప్పారు. Theoritical knowledge కాకుండా practical experience ని ఎక్కువగా కలుగ చేయాలని ఈ యూనివర్శిటీ ఉద్దేశము. Practical experience ను gain చేస్తూ అక్కడ evolve అయిన latest techniques ని అప్పుడే గ్రామాలకు తీసుకొని పోయి చదువు రాని రైతులకు చెప్పే దానికి అక్కడ extension officers వుంటారు. వారికి regulatory functions యీ supplies, plant protection వాటితో ఏమీ సంబంధము లేదు. ఈ resarch stations

లో సాధించిన ఫలితాలను ఆయా ప్రాంతాలలో వున్న రైతులకు చెప్పేదానికి ఇది ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. అమెరికా దేశములో capital system వుంది. అక్కడ పెద్ద farms వున్నవి. Mechanised పద్ధతి వారికి వుంది. ఆ విధానమును తీసుకొని వచ్చి ఇక్కడ introduce చేస్తారా అనే ప్రశ్నను లేవ దీశారు. అది ఏ మాత్రము ప్రభుత్వము యొక్క ఉద్దేశము కాదు. Land Reforms Act ను రద్దు చేసి పెద్ద ఫారమ్స్‌ని ఏర్పాటు చేసి ఒక్కడున్న మెకనైజు పద్ధతిని ఇక్కడ కూడ పెట్టాలని లేదు. గ్రామీణ ప్రజలలో నూటికి 50 మంది వ్యవసాయము పైన ఆధారపడి వున్నారని ప్రభుత్వానికి తెలుసు. Alternative గా ఏదో ఒక రకమైన ఉద్యోగము కల్పించేంత వరకు ఈ నాడు వ్యవసాయము పైన ఆధారపడి వున్న ప్రజానీకాన్ని వేరే మార్గానికి మళ్ళించేదానికి లేదు.

అందువల్ల యితర దేశాలలోవలె మనం మెకనైజు చేస్తే, చాలామంది నిరుద్యోగులు అవుతారు. అందువల్ల ఒక based కార్యక్రమముతో, యితర రంగాలలో, వారికి ఉద్యోగాలు దొరికిన తరువాత మెకనైజు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అగ్రికల్చరల్ ఇంజనీర్సు కావాలని చెబుతున్నారు. మన యూనివర్శిటీలో చదువుకొన్న విద్యార్థులకు ఆయిల్ ఇంజన్సు తయారుచేసుకొన డానికి, ట్రాక్టర్సు తయారుచేసుకోవడానికి ఒక subject ఉండాలని చెప్పారు. ఇది కార్యక్రమములో ఉంది. Agricultural Engineering అనేది ఈ University లో తీసుకొని రావాలని చూస్తున్నాము. కొంతకాలం అయిన తరువాత నాలుగవ పంచవర్ష ప్రణాళికలో, అటువంటిది, ఒకటి create చేయాలనే ఆలోచన ఒకటి ప్రభుత్వానికి ఉన్నదని మనవి చేస్తున్నాను. Residential University అని చెప్పాను. గౌరవ సభ్యుల దృష్టిలో residential university అంటే, కొంతమందికి clear కాలేదు. మన కాలేజీలు అన్ని residential కాలేజీలే. హాస్టల్స్ ప్రవేశపెట్టి........

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— Residential University అంటే students అక్కడ ఉండడం, ఉండకపోవడం అనేది సమస్యకాదు. ఇది affiliated యూనివర్శిటీయా ? లేక residential యూనివర్శిటీయా అన్నదే point. అందుచేత బాపట్లలోను, తిరుపతిలోను, సైఫాబాదులో ఉన్నటువంటి Home science కాలేజీలలోను ప్రత్యేకమైనటువంటి పరిశోధనలు చేయించడానికి ఆలోచిస్తారా ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— బెనారస్ యూనివర్శిటి Residential University అట్లాగే యిక్కడ ఉన్నటువంటి కోర్సులను అన్నిటిని ఒకే కాంపస్‌లో పెట్టి expert knowledge impart చేయుటకు పూనుకుంటారా ? ఎక్కడో రెండువందల మైళ్ళ దూరంలో ఉన్నటువంటి బాపట్ల కాలేజీని, నాలుగు వందల మైళ్ళ దూరంలో ఉన్నటువంటి తిరుపతి కాలేజీని affiliate చేయడంవల్ల పెద్దగా లాభం ఏమీ జరగదు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— ఎట్లా జరగదో నాకు అర్థం కావడంలేదు. అధ్యక్షా ! మనం యిప్పుడు uniformity చేయాలని ఆలోచిస్తున్నాము. అక్కడ చదువుతున్నటువంటి గ్రాడ్యుయేటులు శక్తివంతముగా ఉండాలని, బాగుపడాలని, ఆరితేరినవారుగా ఉండాలని అనుకొనే ఈ కాలేజీలన్నింటిని ఒకే agency క్రిందకు తీసుకొని రావాలని ఆలోచించాము. అలా ఒకే agency క్రిందకు తీసుకొని రాకపోతే మనం ఎలాగ uniformity సాధించగలమో నాకు అర్థకావడంలేదు. ఒకే విధమైన సిలబస్, ఒకే విధమైన బోధనకార్యక్రమం పెట్టకపోతే uniformity ఎలా సాధ్యమౌతుంది? అందుచేతనే వీటి అన్నింటిని affiliate చేస్తున్నాము. అగ్రికల్చరల్, వెటర్నరీ కాలేజీలన్నిటిని అనుబంధ సంస్థలుగా ఏర్పరచి, ఒకే విధమైన బోధనా. శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, వీరిని మంచి నిపుణులుగా తయారుచేసి, గ్రామాలకు పంపించాలనే ప్రభుత్వం ఉద్దేశ్యపడుతున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :--- ఇది residential university కాదు అన్న మాట.

శ్రీ వి. బలరామిరెడ్డి:- వారి mind లో ఏమి ఉన్నదో నాకు అర్థం కావడం లేదు. దీని గురించి విపులంగానే చెప్పాను, యింత కంటే ఏమి చెప్పనక్కర లేదు.

అగ్రికల్చర్ డిపార్టుమెంటును పనిలేని సంస్థగా చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు చాలా కార్యక్రమాలు ఉన్నాయి. Production పెంచడమనేది బ్రహ్మాండమైన కార్యక్రమము. గ్రామాలలో నూటికి 90 మంది వ్యవసాయమే ప్రధాన వృత్తిగా కలవారు, అందువల్ల వారి బాధ్యతలు కొన్ని యూనివర్శిటికి మార్చి, కేవలం అగ్రికల్చరల్ ప్రొడక్షన్ మీద కేంద్రీకరించి ప్రొడక్షన్‌ను అభివృద్ధిపరచుటను టార్గెట్లను పెంచుటకు అగ్రికల్చరల్ డిపార్టుమెంటు పనిచేస్తుంది. ఇలా చేసినప్పుడు మన production అభివృద్ధి చెందుతుందని మనవి చేస్తున్నాను.

ఇక Constitution of Board గురించి ఎక్కువగా విమర్శలు వచ్చాయి. అమెరికన్ తైపురో సెనేట్‌ను, సిండికేట్‌ను ఒకే సంస్థగా పోల్చారు. Agricultural University అనేది new Constitution కాదని విమర్శలు చేశారు. దీనిలో ఉన్న constitution చూడండి. అమెరికన్ type అంటున్నారు. అమెరికన్ యూనివర్శిటిలో 19 మంది సభ్యులలో 7 గురు legislators సభ్యులుగా ఉన్నారేమో ఆలోచించండి. దానికి, దీనికి యేమీ సంబంధం లేదు. దీనిని నూతన పంథాలో ఏర్పాటు చేస్తున్నాము. ప్రవీణులు అయిన వారిని, అనుభవజ్ఞులైన రైతులను, agricultural institution లో ఉన్న పెద్దలను, శాసన సభ్యులను అందరిని కలిసి Board of Management లో వేస్తున్నాము. శాసన సభ్యులతో పాటు

Technical Experts కూడా చేర్చి, ఒక సంస్థగా ఏర్పాటు చేశాము పెద్దలందరిలో ఒక సంస్థగా ఏర్పాటు చేశాము కాబట్టి, తప్పకుండా ఈ సంస్థ జయప్రదమౌతుందని మనవి చేస్తున్నాను. ఇది కేవలం ప్రభుత్వానికి ఒక డిపార్టుమెంటుగా తయారు అవుతుందనే, విమర్శ కొంతమంది చేసారు. ఆరుగురు మంది శాసన సభ్యులు ఉన్నటువంటి యే సభ అయినా. ప్రభుత్వానికి ఒక డిపార్టుమెంటుగా తయారు అవుతుందా అని అడుగుతున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి:--- నలుగురే శాసన సభ్యులు. ఆరుగురు లేరు. ఇద్దరు మండలి సభ్యులతో కలసి ఆరుగురు. పొరపాటును అంగీకరించండి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:- నేను legislators అని చెప్పాను. వాళ్లు కూడా legislators క్రిందకే వస్తారు. వారితో కలిపే ఆరుగురు, ఇది స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన సంస్థ. ప్రభుత్వానికి ఒక డిపార్టుమెంటుగా మాత్రం పని చేయదని నేను గట్టిగా చెప్పగలను. అధికార సభ్యులను కొంతమందిని తగ్గించాలని కోరారు. ఆ కోరికను పునరాలోచించి, నలుగురు గాక ఆ సంఖ్యను ముగ్గురుగా చేయడమైనది. శాసన సభ్యుల సంఖ్యను ఎక్కువ చేయాలని అన్నారు. వందమంది సభ్యులు ఉన్నా కౌన్సిలు నుంచి యిద్దరిని తీసుకుంటే, 300 మంది ఉన్న శాసన సభ నుంచి, ఆరుగుర్ని అయినా తీసుకోవాలని అన్నారు. అందుచేత ఆ సంఖ్యను 6 గురుగా పెంచటానికి ఒక ఎమెండ్‌మెంటును తెచ్చాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: 6 బాగా లేదు. దానిని ఆరు చేయండి.

శ్రీ. ఎ. బలరామిరెడ్డి:- అరు too-much. 5 చాలు. కాకపోతే Board of Management శాసన సభ లాగ తయారు అవుతుంది.

శ్రీ కె. యల్. నర్శింహారావు:- కౌన్సిల్ లో ೨0 మంది ఉన్నారు ఇక్కడ మూడువందలమంది ఉన్నారు, అందుచేత 6 చెయ్యడం న్యాయం.

శ్రీ ఏ. బలరామిరెడ్డి : న్యాయం అనేది కాదు. శాసన సభ్యులకు యింత సభ్యత్వం యివ్వడం మంచిదికాదు, అయిదుగురిని ఒప్పుకొన్న తరువాత యింకొకరికి ఒప్పుకొనడం మాకు ఏమంత కష్టం కాదు, అందుచేత దీనిని ఏకగ్రీవంగా ఆమోదిస్తారని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు మాట్లాడారు. వారు కష్టపడి బాగా చదివి మంచిసూచనలు చేస్తారని అనుకొన్నాను. వారి సూచలను బట్టి అవసరమైతే బిల్లులో కొన్ని మార్పులు తేవచ్చునని అనుకొన్నాను. కాని వారు కేవలం............

శ్రీ. వావిలాల గోపాల కృష్ణయ్య:- నేనూ ప్రయత్నం చేశాను. ఎన్నో రిపోర్టులు చూపించాను. నేను చూపించిన రిపోర్టులను అన్నీ దాదాపు ఒక బండి అవుతుంది, కాని నా మాట ఒక్కటి వినలేదు. అందులో ఏమీ అంగీకరించ లేదు. అందుచేత నేను కూడా యిట్లా ఉండ వలసి వచ్చింది,

శ్రీ. ఎ. బలరామిరెడ్డి:- ఆ ధోరణిలో మాట్లాడితే అది వేరె సమాచారము. పరిశ్రమోద్యోగులకు ఉద్యోగాలకొరకు సృష్టించ బడిందని, పరకట్నాల కొరకు ఏర్పడిందని, వారిలాంటి వారు చెప్ప తగిందికాదు, ఆ విధంగా వారంటే చాలా బాధకరంగా ఉంది, ఇందులో ఉద్యోగాలకు తావు లేదని మనవి చేస్తున్నాను.

ఇప్పుడు వుండే departments వారికి transfer చేసినప్పుడు అక్కడ ఎక్కువ ఉద్యోగాలు వచ్చేఅవకాశం లేదు. Research station పెట్టినప్పుడు క్రొత్తగా పెట్టే అవకాశం లేదు. Dean of Faculty అన్నారు. అక్కడ వుండే టటువంటి Joint-Registar ఒక research station కు ఆధ్వర్యం వహిస్తూవుంటే అక్కడఆయన ఆ faculty కి dean వుంటాడు. కాబట్టి కొత్త ఉద్యోగాలు యిచ్చే అవకాశం లేదు. అయితే దీనికి ముగ్గురు ముఖ్య ఉద్యోగులను యేర్పాటు చేయడానికి ఈ బిల్లులో రూపొందించాం. Vice-chancellor, Registar, Controller వుంటారు. ఆ controller గురించి మేము ఏమి చెప్పామంటే యిప్పుడు ప్రథమ దశలో యిన్ని ఉద్యోగాలు పెట్టే అవసరం లేదని ఒక section పెట్టాం. మొట్ట మొదట ఈ రెండు బాధ్యతలను Registar గార్నే నిర్వహించే దానికి వీలుగా బిల్లులో ప్రవేశ పెట్టాం. ఇవి అన్నీ కూడ వారికి తెలుసు. కాబట్టి కొత్త ఉద్యోగాలు రెండే అధ్యక్షు! ఒక Vice-chanceller, ఒక Registar. వీళ్ళు చాలా వయస్సు వాళ్ళు అధ్యక్షా- వాళ్ళకి పరకట్నం యిచ్చి ముసలి వాళ్ళకు పెళ్ళి చేసేవాళ్ళు ఉన్నారా ఈ ప్రపంచంలో అని వారిని ప్రశ్నిస్తున్నాను. వారు బ్రహ్మచారి వారికి తెలియదు ఈ విషయాలు. వారు ఏదో చెబుతున్నారు కాబట్టి దానిని నేను అంత serious గా తీసుకోవడం లేదని మనవి చేస్తున్నాను. ఇంకో విషయం ఏమంటే ఉస్మానియా యూనివర్సిటీకి compensation యిచ్చే దానికి ఒక clause పెట్టాం అని చెబుతున్నారు. అక్కడ compensation question రాదని చెప్పి నేను మనవి చేస్తున్నాను: ఎందుకంటే ఈనాడు university ఆధ్వర్యాన వుండే agriculture కళాశాల మనది, ప్రభుత్వానిది. వాళ్ళ veterinary కళాశాల వాళ్ళ Buildings లో వాళ్ళ compound లో వుంది. దానిని మేము రాజేంద్రనగర్ తీసుకు వెళ్ళబోతున్నాం; అక్కడ buildings కట్టబోతున్నాం కాబట్టి compensation

question లేదు. కాని వాళ్ళు స్వంత funds తో యేదైనా చేసినప్పుడు దానికి compensation యివ్వవలసి వస్తుందనే ఉశ్యద్దేంతో ఆ Clause ను పెట్టాం. అందువల్ల జమీందార్లకు లక్షలు compensation యిచ్చిన మాదిరి యిచ్చే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. అట్లా యిస్తే కొద్దో గొప్పో యితర సంస్థలకు యిస్తున్నాం. అందువల్ల ప్రభుత్వం చేసినటువంటి తప్పు ఏమీ లేదని మ న వి చేస్తున్నాను. Top heavy expenditure అని కొంత మ ం ది గౌరవ స భ్యు లు చెబుతున్నారు. అ క్క డ వు ం డే research departments తో educational constitution పోవడంతో university కి ఉత్త heavy expenditure సృష్టించ వలసిన అవసరం లేదు. దానిని గురించే కూడా examine చేయించాను అధ్యక్షా! Vice chanceler వేతనం. రిజిష్ట్రారు వేతనం, administrative సిబ్బంది వేతనం అంతా కూడా చూస్తే సాలుకు 2 లక్షలు. 2 లక్షలు 50 వేల కంటే ఎక్కువ ఆయ్యే పరిస్థితి రాదు అని చెప్పి మనవి చేస్తున్నాను. ఈ Dean of Faculty కూడా ....

శ్రీ టి. నాగిరెడ్డి:-మీరు calculate చేసి affiliate కాబోయే colleges కు ఎంత recurring expenditure అవుతుం దో. మనం యిప్పుడు ఈ university ని పెట్టి ఈ colleges ను affiliate చేసిన తరువాత ఈ colleges కు యితర colleges కు కలిపి recurring expenditure ఎంత వుంటుందో మాకు ఒక idea యిస్తే.

Then we can find out what is going to be the total increase in the recurring expenditure of the University as a whole.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— మనకువుండే College అక్కడకు transfer చేస్తున్నాం అధ్యక్షా :

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :--- ఈ Clarification రావాలి అధ్యక్షా ! ఎప్పుడు అయితే ఈ Colleges పోతాయో ఈ ఖర్చు అంతాకూడా university ది అవుతుందికాని. Government ది కాదు. దానికి ఆంధ్ర యూనివర్శిటీ ....

శ్రీ ఎ. బలరామిరెడ్డి :-- కాని ఆ provision అంతా వాళ్ళకు transfer చేస్తున్నాం అధ్యక్షా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :-- ఇప్పుడు మన staff ను Extension Officers గా trnsfer చేస్తున్నాం. ఇదివరకు గవర్నమెంటు ఏమిచేస్తున్నదంటే they are bearing the entire cost వాళ్ళను ఎప్పుడైతే transfer చేస్తారో గవర్నమెంటుకు ఏమీ ఖర్చు వుండదు. University self maintained గా వుండాలి. వాళ్ళు maintain చేస్తారా ? లేకపోతే ఆంధ్ర university కి యిచ్చినట్లుగా 2 లక్షలో, 3 లక్షలో యిస్తాం అంటే అది వేరుకాబట్టి అది clarify చేయాలి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :--- నేను యీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు దీనిని గురించి విపులంగా చెప్పాను. మనం ఎప్పుడైతే Government ఆధ్వర్యాన వుండే colleges ను మారుస్తున్నామో, దాని budget లో provision కూడా వాళ్ళకు transfer చేస్తున్నాం. అందువల్ల అదనంగా వారికి ఖర్చు అయ్యేది ఏమిటో నాకు అర్థంకాదు. ఈనాడు Government ఖర్చుపెడుతున్న ఖర్చు రేపు university వారు ఖర్చుపెట్టబోతున్నారు. ఈ budget provision 149 లక్షలు లేక 150 లక్షలు research stations మీద ఖర్చుపెట్టవలసి వుందని నేను చెప్పాను. కాబట్టి మొత్తం డబ్బునుకూడా institution తోటీ transfer చేస్తున్నాం, అని నేను చెప్పాను. అందువల్ల సిబ్బంది పెరిగే అవకాశంలేదని చెబుతున్నాను. పైగా advisors కు మనం ఏమీ డబ్బు యివ్వడంలేదు. వాళ్ళు

కావలసిన రోజులువుంది సలహాయిస్తే యిస్తారు, తరువాత వెళ్ళిపోతారు. అందువల్ల మనం ఎక్కువగా ఖర్చుపెట్టవలసిన అవసరంలేదు. కాబట్టి University కి Vice Chancellor, Registrar వేతనాలు తప్ప, administration గుమస్తాలు, typists మొదలైన ఉద్యోగులకుతప్ప యిది పెద్దగా ఉద్యోగాలు సృష్టించడానికి చేసిన పనికాదనిమాత్రం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. దానిని మేము అంచనా వేశాం, రెండు లక్షల 50 వేలకంటే ఖర్చు ఎక్కువ అయ్యే పరిస్థితి ఉండదని నేను మనవి చేస్తున్నాను. ఇంకా దృఢతరం చేయాలంటే, పటిష్టం చెయాలంటే దానికి experts కావాలంటే వేసుకోవచ్చును దానివల్ల బ్రహ్మాండమైన ఖర్చు పెరిగే అవకాశంలేదనిచెప్పి నేను మరోసారి మనవి చేస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— Central grant ఎంత ? పై Institution నుంచి వచ్చేది ఎంత ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— అట్లా University ని యేర్పచిన తరువాత University Grants Commission కూడా కొంత డబ్బు యివ్వవచ్చు. నేను మూడవ పంచవర్ష ప్రణాళికలో 150 లక్షలు దానికి ఖర్చు పెట్టబోతున్నాం అని చెప్పాను. ప్రణాళికలో కాకుండా Out side the plan Ceiling లో 25 లక్షలు అక్కడ కట్టబోయే భవనాలకు కేంద్ర ప్రభుత్వం యిస్తామని చెబుతున్నారు. అంతేకాకుండా యింకో 125 లక్షలు మన plan provision వుంది. దాంట్లో మన కేంద్ర ప్రభుత్వం యిచ్చే assistance, not loan సుమారు 70 నుంచి 75 lakhs వరకు అవుతుంది. అదనంగా మనకు ఒక కోటి రూపాయలు వచ్చే అవకాశం వుందనిచెప్పి నేను మనవి చేస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— Ford వాళ్ళు యిచ్చేది ఎంత ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— వాళ్ళు ఎంత యిస్తున్నారో మాకు తెలియదు. వాళ్ళు కేంద్రంవారికి యిస్తున్నారు. Government of India వారు 3 వ

పంచవర్ష ప్రణాళికలో యింత యిస్తామన్నారు. 4 వ ప్రణాళికలో ఎంత యిస్తారో యింకా తెలియదు. ప్రణాళిక finalise కాలేదు. Discussion జరుగుతున్నాయి. ఇప్పుడు నేను వాళ్ళు ఎంతయిస్తారో చెప్పడం న్యాయంకాదని మనవిచేస్తున్నాను. ఏమైనాసరే మనం University ని స్థాపించబోతున్నాం. ఇదివరకు నేను చెప్పినట్లుగా కేవలం ఉద్యోగాలకోసం వాళ్ళను తయారుచేయకుండా, వ్యవసాయం లాభసాటిగా చేసుకోవచ్చునని రుజువు అయినప్పుడు అక్కడ తయారైన graduates బయటకుపోయి స్వయంగా వ్యవసాయం చేసుకుని, ఒక వ్యాపారం జరిగించడానికి వీలు అవుతుందని నేను మనవిచేస్తున్నాను. అంతేకాదు మన దేశంలో experts లేరు. ఈ expert కావాలని, అమెరికా మొదలైన యితర దేశాలకుపోయి అక్కడవుండేటటువంటి technique ను మాత్రం చదివి వస్తున్నారు, పుస్తకాలు తీసుకుని వస్తారు. ఆ పుస్తకాలలో వుండేది యిక్కడ copy చేస్తారు అన్నారు. పుస్తకాలలో agriculture technique ఎట్లా తీసుకురావాలో వుంటుంది. మన దేశంలో చేయబోయేది ఏమంటే మన soil conditions, rainfall, భూసారం అన్నీ దృష్టిలో పెట్టుకొని యేవిధంగా ఈ technique develop చేస్తే లాభసాటిగా వుంటుందో దృష్టిలో పెట్టుకుని చేయాలి అనే ఉద్దేశ్యంతో మనం ముందుకుపోతున్నాం. అంతేకాని అమెరికాదేశంలో వుండే పద్ధతిని పూర్తిగా copy కొట్టి, mechanisation తీసుకువచ్చి, వాళ్ళ పంటలను తీసుకునివచ్చి యిక్కడ అభివృద్ధిచేయాలని కాదు. మనదేశంలో మనం ఏవిధంగా లాభసాటిగా పంటలు పండించాలి అని మనం ముందుకు పోతున్నాం. మనదేశానికి అవసరమైన విధంగా మార్చుకోవాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నాం అని మనవిచేస్తున్నాను. ఈ experts ను training కొరకు యితర దేశాలకు పంపుతున్నాము. ఈ experts కు కావలసినటువంటి knowledge యిక్కడ దొరికే అవకాశం యేర్పాటుచేయాలని ఆ విధంగా రూపొందించాము. నేను మొదట చెప్పినట్లుగా వాళ్ళకు production తో ఎలాంటి సంబంధంలేకుండా Agricultural Department కు వాళ్ళపై పెత్తనంలేకుండా

కేవలం production నే ప్రధానసమస్యగా తీసుకొని, కొన్ని targets పెట్టుకుని, ఆవిధంగా అనుకున్నదానికంటె ఎక్కువ production చేసేదానికి జయప్రదంగా జరుగుతుంది అనే ఉద్దేశ్యంతో ఈ University ని ప్రవేశపెట్టుకుంటున్నాం అని నేను మనవిచేస్తున్నాను. అంతేకాకుండా soil analysis కావాలని, laboratories కావాలని చెబుతున్నారు. అది ప్రభుత్వ దృష్టియందున్నది. సోయిల్ టెస్టింగ్ లేబరేటరీస్ రాజేంద్రనగర్‌లో ఒకటి, బాపట్లలో ఒకటి ఉన్నాయి. రాజమండ్రిలో ఒక టుబాకోకు సంబంధించి సోయిల్ టెస్టింగ్ లేబరేటరీ ఉన్నది. ఇవే కాక కేంద్ర ప్రభుత్వంవారు విజ్ఞాన మందిర్స్ అని మన రాష్ట్రంలో కొన్ని పెట్టినారు. వాటిని ఎడ్యుకేషనల్ డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేసినారు. వాటిమీద కేంద్ర ప్రభుత్వం వారికి వుండే ఆధ్వర్యాన్ని వదలుకున్నారు. మేము యిప్పుడు కో ఆర్డినేషన్ కమిటీలో ఒక తీర్మానమును పాస్‌చేసినాము. వాటినికూడా యీ సాయిల్ టెస్టింగ్ లేబరేటరీస్‌గా మార్చి సోయిల్ ఎనాలసిస్ తయారుచేయించాలని మా అభిప్రాయం. అన్ని ప్రాంతాలలో యీ సాయిల్ టెస్టింగ్ లేబరేటరీస్ మనము నెలకొల్పితే రైతులకు యివి ఎక్కువ సహకారిగా ఉంటాయనే ఉద్దేశంతో ఆ విధముగా ముందుకు పోయే దానికి ఆలోచిస్తున్నాము. గౌరవ సభ్యులు రైజ్‌చేసిన పాయింట్స్ అన్నిటికి నేను సమాధానం చెప్పాను అనుకుంటాను.

శ్రీ టి. నాగిరెడ్డి :— రెండు విషయాలు చెప్పవలసివుంది. There is a Director of Agricultural and Home Science Extension Service. That means, he will be in-charge of the whole extension that is going to take place in Andhra Pradesh whereas this Experimental Stations Director will be in-charge of the experimental stations all over Andhra Pradesh. That means, there are going to be two administrative departments under the control of the University. Am I right or not ?

Sri A. Balarami Reddy :— No, Sir. That is not correct. ఇప్పుడు మనకు 42 రీసెర్చి స్టేషన్స్ ఉన్నాయి. వాటికి సంబంధించి ఒక జాయింట్ డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చర్ ఉన్నారు. ఆయన ఆధ్వర్యం క్రింద ఆయన డైరెక్షన్ క్రింద యివన్నీ పనిచేస్తున్నాయి. అచ్చట సాధించిన ఫలితాలు నేరుగా బ్లాక్సుకు పంపించడానికిలేదు. అచట సాధించిన లేటెస్టు టెక్నిక్ తీసుకువచ్చి యీయనకు యిస్తే యీయన మళ్లీ ఎక్స్టెన్షన్ వర్కర్సుకు యిచ్చేటటువంటి పద్ధతి ఉన్నది. ఎప్పుడైతే యీ అగ్రికల్చరల్ రిసెర్చి స్టేషన్స్‌ను యూనివర్శిటీ క్రిందకు మార్చుతామో ఆ జాయింట్ డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చి క్రింద ఉపయోగపడతాడు. కొత్తగా ఏవో పోస్టులు క్రియేటు చేయాలనే ఉద్దేశంలేదు. అవన్నీ ఉన్నాయి మన దగ్గర. వాటన్నిటిని ఒకే ఏజన్సీ క్రిందకు మార్చి కాంపేక్టుగా కేంద్రీకరించి అభివృద్ధిచేస్తే బాగుంటుందని చేస్తున్నాము. కాని రిసెర్చికి ఒక డిపార్టుమెంటు ఇంకేదోదానికి ఒక డిపార్టుమెంటు చేయాలనె ఉద్దేశం లేదు. వెంకట్రావుగారు మాట్లాడుతూ వైస్ ఛాన్స్‌లర్‌ను తీసివేయడానికి ఒక ప్రొవిజన్ పెట్టారన్నారు. అది ఛాన్స్‌లర్ యిష్టంపైన ఆధారపడి ఉంటుందని చెప్పారు. కాని క్లాజు మరొకమారు చదివితే దానిని ఎప్పుడంటే అప్పుడు కాకుండా ఒక ప్రత్యేక పద్ధతిలో ఆయన యెప్పుడైతే యూనివర్శిటీ క్షేమానికి వ్యతిరేకంగా పనిచేస్తాడో అప్పుడు ఆయనను తీసివేసేటటువంటి అవసరం ఉండేటట్టు దానిని రూపొందించినాము. కాని వారు ఒక సూచన చేసినారు. దానిని ఛాన్స్‌లర్ బోర్డు ఆఫ్ మేనేజిమెంటును కన్సల్టుచేసి తరువాత చర్యతీసుకుంటే బాగుంటుందని చెప్పినారు. దానికి నాకేమీ ఆక్షేపణలేదు. ఆ విధంగా నేను అంగీకరించి ఆ ప్రకారంగా గవర్నమెంటు ఎమెండుమెంటు యివ్వడం జరిగింది. కాబట్టి సభ్యులు రైజ్‌చేసిన పాయింట్స్ అన్నిటికీ సమాధానం చెప్పానని అనుకుంటున్నాను. దీనిపై క్లాజువారీ చర్చ తీసుకోవాలని నేను మిమ్ములను ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:- Home Science College ని, దీనిలో చేర్చడం వల్ల అదనంగా వచ్చే ఫలితం ఏమిటి? దానివల్ల extension కు ఏ విధముగా సహాయపడగలమో చెప్పమని కోరుతున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:- కేవలం పురుషులే కాకుండా స్త్రీలు కూడా వ్యవసాయం గురించి, Kitchen Gardens వంటి విషయాలలో కూడ తరిఫీదు అయి పురుషులతో బాటు కృషి చేస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతోను, ఇంకా గృహమునకు సంబంధించిన అనేక విషయముల గురించి నేర్చుకొనే నిమిత్తం ఈ faculty ని కూడ దీని క్రిందకు తీసుకొని రావడానికి కృషి చేస్తున్నాము.

Mr. Speaker: There is one amendment given notice of by Sri Vavilala Gopalakrishnayya. Is he moveing it?

Sri Vavilala Gopalakrishnayya :-- Yes, Sir. I beg to move.

> "That the Andhra Pradesh Agricultural University bill, 1963 (as reported by the Regional Committee) be recommitted to the Regional Committee."

Mr. Speaker: Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:-- నా అభిప్రాయం రూరల్ యూనివర్సిటీ విషయం reconsider చేయాలని. procedure లో ఉన్నా ఇబ్బందుల వల్ల నేను recommittal కు amendment ఈయ లేదు. ఆ విధమైనటువంటి facility లేనందు వల్ల రిజియనల్ కమిటీకి పంపాలని నా ఉద్దేశ్యం.

Mr. Speaker : The question is :

"That the Andhra Pradesh Agricultural University Bll, 1963 (as reported by the Regional Committee) be recommitted to the Regional Committee."

The amendment was negatived.

Mr. Speaker : The question is:

"That the Andhra Pradesh Agricultural University Bill, 1963 (as reported by the Regional Committee) be read a second time."

The motion was adopted.

CAUSE 3

Mr. Speaker : There are four amendments for this clause.

Sri Pillalamarri Venkateswarulu . Sir, I beg to move

"In Sub-clause (1) of clause 3 delete the words 'and for',"

"In sub-clause (1) of clause 3 after the words 'State of Andhra Pradesh' insert the words 'A Residential University'."

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move:

"In sub-clause (1) of clause 3 for the wordrs 'Agricultural University' substitute the words 'Rural University'."

Sri Pillalamarry Venkateswarulu: I beg to move:

"In sub-clause (1) of clause 3 for the words 'Board of Management' substitute the words 'Senate'."

Mr. Speaker: Amendments moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— అధ్యక్షా ! ఇది ఒకమాటు amendment అయిన బిల్లు యొక్క స్వరూపాన్ని మార్పు చేసేటువంటి amendment అని తెలుసు. ఇప్పుడు మనకు 3 యూనివర్సిటీలున్నాయి. అయితే agriculture ను యింకా ఇతర allied subjects తో కలిపి ఒక యూని వర్సిటి ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలనుకుంటున్నాము. Agriculture కు ఎక్కువ ప్రాముఖ్యత యివ్వాలని, ఉత్పత్తి పెంపు చేయాలని, వ్యవసాయ దారులకు గల సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యముతో ఈ University ని యేర్పాటు చేయబోతున్నామని చెబుతున్నారు. అయితే ఏలాంటి type of University ఉండేటట్లయితే మన ఆశయం నెరవేరు తుందో మంత్రిగారు ఆలోచించ వలసిన అవసరం ఉన్నది. మన Universities ఏమి చేస్తున్నాయో మనకు తెలుసు. ఆ area లో ఉండే colleges కు application ఇవ్వడం. examinations conduct చేయడం జరుగు తున్నది. Examinations conduct చేయడం, teaching undertake చేయడం, supervise చేయడం, research చేయించటం, వాటి యొక్క purpose. Agricultural University యొక్క purpose ఏమైనా విడిగా ఉంటుందా? For the same purpose ఇంకొక యూనివర్సిటిని అవ సరమా? ఒక faculty కి ప్రత్యేకంగా University ని యేర్పాటు చేసి research పై ఎక్కువ concentrate చేయాలనే అభిప్రాయం ఉండేటట్ల యితే, బాపట్లలో ఒక కాలేజి, తిరుపతి లో ఒక కాలేజి తీసుకోవడం వల్ల

సాధ్యమౌతుందా? ఇది సరియైన పద్ధతి అనిపించుకోదని మాత్రం నేను మనవి చేస్తున్నాను.

Mr. Speaker: Please co-operate with me. I do not want to hustle through a Bill like this and would like to provide opportunity to members to express their views on every one of the clauses, but at the same time, I would request members to avoid lengthy speeches.

Sri Pillalamarri Venkateswarulu: My amendment is in sub-clause (1) of clause 3 after the words 'State of Andhra Pradesh' insert the words 'A Residential University'.

ఇప్పుడున్న యూనివర్సిటీస్ లో research జరగటం లేదనుకోవటం పొరబాటు. వాటికి సరియైన funds లేకపోవడం వల్ల ప్రభుత్వ policy ఏమీ Universities కు తెలియజేయక పోవడం వల్ల ఆ విధంగా ఉండ వచ్చు. అంతమాత్రాన agricultural faculty ని తీసివేసి వేరే యూనివర్సిటి యేర్పాటు చేస్తామనడం సమంజసము కాదు. ఇప్పుడున్న కాలేజీ లను తీసుకుంటామనేకన్న వేరె కాలేజీని యేర్పాటు చేసి దానిలో research facilities ఎక్కువచేయడానికి ప్రయత్నం చేయండి.

I will ask another question. ఇప్పుడు యీ క్రొత్త colleges తీసుకు పెట్టుకుంటే University మరొక కాలేజీన్ని. యీ మూడు కూడా స్థాపించటానికి వీలున్నదా? మరొక Agricultural College కూడ అక్కడ పెట్టుకొనే దానికి ఆస్కారం ఉన్నదా అనేటటువంటిది కూడా ఆలోచించాలి. అందువల్ల, యీ రోజు ఈ Government Colleges కొన్ని మేము

తీసుకుపోయి attach చేస్తాము. ఇది మాస్వంత ఆస్తి. మా పిడికిటిలో ఉన్నది. అనేటువంటి విధంగా దీనిని తీసుకువచ్చి attatch చేస్తున్నారు. కాని అక్కడ coaching విషయం గాని, ఇతర విషయములు గాని, చూచు కొన్నట్లయితే, అది అవసరముండదు. ఇంకొకటి చెప్పారు. Expert knowledge import చేయాలని, syllabus ఒకటిగానే ఉండాలని, అన్నారు. మరి మూడు Universities లో syllabus ఒకటిగా ఉండక పోతే ఎలా జరుగుతుంది? ఇపుడు Engineering subjects ఉన్నాయి. Medical subjects ఉన్నాయి. అన్నిటికి ఒకటే syllabus పెడుతున్నారు. Minor changes ఉంటె ఉండవచ్చు కాని, దాదాపు వాటన్నింటికి, syllabus ఒకటిగానే ఉండవచ్చు. కనుక syllabus ఒకటిగా ఉండాలని చెప్పి. దానికోసం, ఆంధ్ర యునివర్శిటీది తీసుకవచ్చి దీనికి కలపడం గాని, తిరుపతి యునివర్శిటిది తీసుకవచ్చి దీనికి కలపడం గాని, ఉస్మానియా యునివర్శిటికి affiliate అయి వున్నది. దీనికి కలపడం గాని, ఇది సరి అయినటువంటి దృక్పథం కాదు. అందువల్ల Residential University అయ్యేటట్లయితే, దానివల్ల special advantages కూడా ఉన్నాయని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు యీ teaching. ఈ బాధ్యత లేకపోయేటట్లయితె research మీద ఎక్కువ concentrate చేయడానికి మీరు ఏ ఆశయము చెప్పారో. దానిని నెరవేర్చు కోడానికి, మీరు prestige కోసం బాధపడకుండా తప్పకుండా residential character ఒప్పుకుంటే బాగుంటుంది. లేకపోయినట్లయితె, ఇప్పుడు ఆ University position ఏమవుతుంది? మరల Agricultural Colleges start చేయడానికి వీలున్నది కదా. అందువల్ల మరల duplication అతుంది కదా. ఇవన్నీ సమస్యలు వుంటాయి. 200, 300 మైళ్ల దూరములో ఉండేటటువంటివి అక్కడ రాజేంద్రనగర్ లో కూర్చొని అంతా control చేయలేరని మనవి

చేస్తున్నాను. కనుక అది succeed కావాలంటే. It can succeed only as a Residential University.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:- అధ్యక్షా! అసలు ఈ Universityని Residentail University గానే రూపొందించడం జరిగింది. క్రమేణ యిది అనేక రూపములలో మార్పు చెందింది. మొట్ట మొదటి డీన్ అన్నా గారు ఇచ్చినటువంటి రిపోర్టులో గానీ, రామచంద్రా రెడ్డిగారు ఇచ్చినటువంటి రిపోర్టులో గానీ, ఇది Residential University అని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. రామచంద్రా రెడ్డిగారు ఇచ్చినటువంటి Recommendation 21 లో The Rural University shall be a residential University and enough accommodation and facilities should be provided for students and all grades of staff.

అంతే కాకుండా 29 లో Liaison between the Rural University and other agencies in the field like the Department of Agriculture, Animal Husbandry and National Extension Service should be established by properly constituted Advisory Committees and co-ordinating bodies. అని చెప్పారు. అంటే, వారి ఉద్దేశ్యం ఏమిటంటే, students విషయమే కాకుంటే, ఇది ప్రత్యేకించి రాజేంద్రనగర్‌లో ఎక్కడైతే ఈ Universityని locate చేస్తామో, అక్కడ ప్రత్యేకించి ఈ teaching college తో పాటు research కేంద్రము కూడా పని చేయాలని, అట్లా చేసినప్పుడే మంచి ఫలితాలు పొందగలుగుతాము. దానిని అన్ని ప్రాంతాలకు పంపించడానికి అవకాశముంటుందని వారు చెప్పారు. అదే విధంగా మన డైరెక్టరుగారు చెప్తూ, In our State, the proposed University would be started as a campus University and in course of time

all colleges in the state would be brought under the University. ఆ విధంగా మన Director గారు చెప్పడం కూడా జరిగింది, కారణం ఏమిటంటే, వీరంతా చూచివచ్చిన తరువాత U. P. expertence కూడా వీరు తీసుకొని చెప్పారు. It was revealed, he said, U. P. University was not able to adopt all recommendations due to various difficulties. In view of the large number of agricultural colleges numbering about 20 some are under the control of the Department of Agriculture, a few colleges under the control of University and a few, private colleges they could not bring all the colleges under Agriculural - University. అవిధంగా వారు తమ U. P. అనుభవాన్ని కూడా తీసుకొని చెప్పారు, వీటిపైన వారు సలహ యిచ్చింది ఏమిటంటే In our state. the proposed University would be Started, as a campus University and in course of time all colleges in the State would be brought under the University. దీన్నిబట్టి స్పష్టంగా ఏమిఅర్థమౌతుందంటే, ముందు ఇక్కడ ప్రారంభిస్తాము. అని చెప్పి ఇక్కడ దీన్ని develop చేసిన తరువాత, దీని extension విషయము ఆలోచించవలసియున్నది. అనేది స్పష్టంగా అర్థం అవుతుంది, మేము కోరేది యేమిటంటే. ఇక్కడ concentrate చేసి, ఇక్కడ research చేయడానికి ఇది ప్రత్యేకించి చూడాలి గాని examinations hold చేస్తాము. colleges కు దీనికి affiliate చేస్తాము. దిన్ని ఏదో ఒక రూపంలో తీసుకొని వస్తాము అని అనడం సరిఅయినది కాదు. అందువల్ల ప్రభుత్వం మరల ఒకసారి దీన్ని reconsider చేసి వారు యిచ్చినటువంటి ideas కు దీంట్లో పెట్టిన దానికి difference ఉన్నదని, అది ఆలోచించ వలసిందని, కోరుతున్నాను

శ్రీ వావిలాల గోపాల కిృష్ణయ్య:-అధ్యక్షా. మన ఇండియాకు స్వాతంత్ర్యం రాగానే, విద్యా విధానము ఎట్లా ఉండాలి అనే అభిప్రాయములో రాధాకృష్ణన్ కమిషన్‌ను వేశారు. ఆ కమిషన్‌లో modern experts ను మాత్రమే కాకుండా, అమెరికా లోని, England లోని, ఫ్రాన్సు లోని, ఇతర దేశాల లోని experts ను కూడా అందులో కేశారు. వారు ఇండియాకు రాజ్యాంగం వచ్చిన తరువాత, వచ్చిన మార్పు లన్నింటిని దృష్టిలో ఉంచు కొని ఈ విధంగా చెప్పారు.

Report of the University Education Commission (Radhakrishnan Committee Report) Page 555:

"A relatively unoccupied Field: The conditions of Indian life and government under which the present Universities had their origin and development have already been described. It was inevitable that the universities should be influenced by these conditions. They are valuable institutions and are expected to yield good results after necessary adaptations to the changed conditions of a free people. These adaptations and reforms it has been our concern to suggest.

x x x x

"There should be no feeling of conflict between existing and new type (rural universities, any more than between engineering education and medical education. However, because the pattern and spirit of existing universities is so distinctly urban centred, and because of the tendency of an old and dominant institution to impose its type upon

any new institution in a similar field, it is a matter of practical necessity that new universities aiming at extending educational opportunity to the great mass of rural India, and to give vitality and quality to rural life, should have their own independent design and programme. They will have many qualities and methods in common with existing universities, and as they become established, there will be general co-operation and interaction. To a large degree the European university with the offspring institutions in India and America will be indispensable to the new rural university, but their services should be those of consultation, friendship and advice, and not of authority and direction."

x x x x

దీంట్లో ప్రత్యేకించి, యిది rural administration కు సరిపోవాలని, Rural University గా రావాలని ఇది వరకు ఉన్నటు వంటి traditional universities గా కాకుండా, అంతా కూడా అక్కడ చదువుకో దానికి వీలుగా ఉండాలని, Scandinvian country లో ఉన్నటువంటి peoples colleges వంటి వన్నా కూడా ఇక్కడ ఏర్పాటు చేయాలని చెప్పారు ఆ తరువాత, planning వచ్చిన తరువాత, Janatha colleges టీహాఉ వగైరా చోట్ల ప్రారంభించారు. అంతే కాకుండా. Agricultural Higher Secondary Schools ప్రారంభించాలని మహా రాష్ట్రలో కూడా ప్రయత్నించారు. Agricultural extension ఎప్పు డైతే ప్రారంభమైందో, colleges అన్ని కూడా, Industrial schools గా గాని శేకపోతే ఇప్పుడు ఉన్నటువంటి, secondary schools అన్నీ In-

dustrial గా గాని, లేక పోతే agriculture గా గాని convert అయితే బాగుంటుందని చెప్పారు. Schools ను convert చేసే విషయం అట్లా వుంచండి. Agriculture గా చేయాలని అనుకొన్నప్పుడు ఆ pattern సరి పోతుంది. ఆ pattern కంటే Scandinavian country లో ఉన్నటు వంటి peoples colleges గా గాని లేకపోతే India లో ఉద్దేశించి నటువంటి Janata colleges గా గాని ఉంటె సరిపోతుంది. మా లీ కమిటీ రిపోర్టులో ఇక్కడ వచ్చే వాళ్ళంతా ఉద్యోగాల కోసం వెళ్ళే వాళ్ళు కాదు, ఇక్కడ నేర్చు కొన్న దానిని మరల ఊళ్ళలోకి తీసుకు పోయి అక్కడ రైతాంగముయొక్క సమస్యలను తీర్చే టట్లుగా, వారికి ఉపయోగపడే టట్లుగా చేయాలని. కాని, ఈ Act మొత్తంగా దాని basis, under-standing చూచి నట్లయితే ఉద్యోగాల కోసమే............క్షమించండి - ఎవరిని ఉద్దేశించి చెప్పడం లేదు. దాని యొక్క product ఎందుకు పనికి వస్తుందంటే, ఉద్యోగాలకు పనికి వస్తుంది. village farmers sons ను తీసుకు వచ్చి దీంట్లో పెట్టేటటువంటి పద్ధతి లేదు. కనుక ఎక్కడ నుంచి వస్తారు దీనికి వచ్చే టటువంటి students అంటే direct గా Intermediate లేదా P. U. C. Chemistry అయినటు వంటి వారిని తీసుకువస్తారు. అంతకు ముందు agriculture లో అనుభవము లేదు. కాని సరాసరి బయటినుంచి తీసుకు వచ్చేప్పటికి, యధాప్రకారంగా మళ్ళీ prototype గా ఇది వరకు ఈ Agricultural colleges నుంచి demonstrators ను ఏ విధంగా తయారు చేశామో దీనిలో కూడా అదే విధంగా చేయడం జరుగుతుంది, అందు వల్ల Agricultural University అన్నంత మాత్రాన సరిపోదు. అది గ్రామ జీవితాన్ని ప్రతిబింబించినప్పుడే అది సరిపోతుంది. అందువల్లే వాళ్ళు Rural University అన్నారు. ఆయన కూడ అదే ఆలోచించారు. అది చాలదని చెప్పి ఈ కాంగ్రెసు ప్రభుత్వము, సంజీవ రెడ్డి Chief Mi-nister గా ఉన్నటు వంటి ఈ ప్రభుత్వము ఇదివరలో అసెంబ్లీలో ఒక

కమిటీని వేశారు. అదే రామచంద్రా రెడ్డి గారి కమిటీ, ఆయన clear గా చెప్పాడు. Agricultural University is not a substitute for a Rural Univers'ty అని clear గా చెప్పాడు. అందువల్ల మనము rural life ను అభివృద్ధి పరచుటను పెట్టబో తున్నామని చెప్పి నప్పుడు, Land Grants colleges యొక్క అమెరికన్ పాలసీ గాని, లేక అచ్చం Scandinavian peoples colleges వలె గాని కాకుండ మన దేశానికి సహజమైన agricultural bias తో ఉన్న విద్యార్థులను వ్యవసాయదారుల కుటుంబాలను నుంచి తీసుకొని S. S. L. C. వరకు కావలసిన Agricultural Schools, గ్రామ సీమలలో పెట్టి, వాటిని అగ్రికల్చర్ కాలేజీలకు affiliate చేసి ఒక యూనివర్శిటీ క్రింద తేవాలి. ఆ విధంగా చేసి దానికి రూరల్ యూనివర్శిటీ అని పేరు పెట్టాలి గాని, అగ్రికల్చరల్ యూనివర్శిటీ అని పెట్ట కూడదు. తరువాత ఒక faculty కి ఒక యూనివర్శిటీ పెట్టడం కరెక్టు కాదు. దీనిని గురించి యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ వారు చెప్పింది చదువుతాను.

Proceedings of the 28th meeting of the University Grants Commission held in New Delhi on 20th March, 1961.

" Commission noted that the Inter-University Board had examined this proposal and had expressed the view that the best method of improving agricultural education in the Universities is to strengthen the agricultural colleges and the faculties of Agriculture in the respective Universities rather than the creation of Universities in single professional discipline. The Commission agreed with the view of the Inter-University Board, and was of the

opinion that the establishment of a narrowly specialising Agricultural University was not desirable generally. అని ఖచ్చితంగా చెప్పారు. దానిని యూనివర్శిటీ గా ఆ కమిషన్ వారు అంగీకరించుట లేదని, దానికి ఏ మాత్రం డబ్బు యివ్వడానికి వీలులేదని, అగ్రికల్చరల్ యూనివర్శిటీకి సంబంధించి వేరే గ్రాంట్స్ కమిషన్ వేసుకోమని చెప్పారు. అందు వల్ల దానికి ఆ కమిషన్ నుంచి వచ్చే ఆదాయము లేదు. వారు చెప్పింది చూస్తే One faculty University పనికి రాదు. ఇటు చూస్తే భారత దేశ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పరచే పద్ధతిగా లేదు. పోనీరెసిడెన్షల్ యూనివర్శిటీ అవుతుందా అంటే, అక్కడ స్టూడెంట్సు ఉన్నంత వరకు residential అవుతుంది గాని మిగతా చోట్ల ఉన్న agricultural colleges దీనికి affiliate చేస్తారు. అయితే ఈ సందర్భంలో బలరామిరెడ్డి గారు ఒక విషయం చెప్పవచ్చు. ఇప్పుడు రూర్కెలా లో ఇంజనీరింగ్ యూనివర్శిటీ ప్రారంభించారు. అది విస్తరిస్తుందో లేదో అనే భయంతో ఉన్నారు. అని residential University; affiliate చేసుకొనేది కాదు. Professional University, ఒక faculty కి సంబంధించిన యూనివర్శిటీ పెడతామంటే ఉన్న ప్రిసిడెంట్స్ ప్రకారం చూస్తే—ఆ ఇంజనీరింగ్ యూనివర్శిటీ రెసిడెన్షియల్ యూనివర్శిటీ గాని, affiliate చేసుకొనేది కాదు, Residential University కాకపోతే దాని యొక్క ప్రయోజనం లేకుండ పోతుంది. ఇటువంటి యూనివర్శిటీ లలో స్టూడెంట్సు అందరు ఒకే చోట ఉంటే, అందరూ సన్నిహితత్వంతో proficiency పెంచుకొనుటకు వీలుంటుంది. అట్లా కాకుండా బాపట్లలో ఒక కాలేజీ, ఇంకొక చోట మరొక కాలేజి ఉంటే స్టూడెంట్సుకు, agricultural life close గా follow అగుటకు వీలుండదు. వారికి research work చాల ఉంటుంది. అందు వల్ల far away places లో వేరు వేరుగా ఉండటం బాగుండదు., దీనిని Residential Uinversity గా పెట్టకపోవడం మంచిది

కాదని చెబుతున్నాను. మన దేశానికి ఒక Educationist రాష్ట్రపతి అయినాడు, ఆయన politician కాడు. అటువంటి వారిని గౌరవించాలంటే వారు educationist గా చెప్పినది వప్పుకోవాలి. అందువల్ల దీనిని Residential University గా స్థాపించాలని కోరుతున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :- అధ్యక్షా, ఈ సందర్భంలో agriculture కు సంబంధించి, ఆ faculty కి సంబంధించి, ఆ setup కు సంబంధించి, experiment చేయబోతున్నాము. ఒక vast area, select చేసుకొని experiment చేయబోయే టప్పుడు జాగ్రత్తగాచేసుకొని, ఆ experiment జయప్రదమయినదో, failure అయినదో జాగ్రత్తగా పరిశీలించిన తరువాత దానిని విస్తరింప జేయడం సామాన్యంగా విజ్ఞానపద్ధతి అయినప్పుడు, ఇంకెక్కడనో, అక్కడున్న ప్రత్యేక పరిస్థితులలో ఇది success అయినదనే అభిప్రాయంతో, మనంకూడ copy చేయడం సరైనదికాదు. మనం ఈ 15 సంవత్సరాలుగా వ్యవసాయాన్ని వృద్ధిచేయడానికి తీసుకొన్న చర్యలు విఫలమైనవి కాబట్టి ఇప్పుడొక నూతన పథకాన్ని తీసుకొని ఆ failure ను, success చేయడానికి మేము అమలు చేయ దలచుకొన్నాము అనే ధోరణిలో దీనిని అమలుచేయుట న్యాయంకాదు, అది నేర్చుకొనవలసిన గుణపాఠం కాదు, అని మనవి చేస్తున్నాను. రూరల్ యూనివర్శిటీ అనేది ఈనాడు కొత్తగా వచ్చిన అభిప్రాయం కాదు. గోపాలకృష్ణయ్యగారు, రాధాకృష్ణన్ రిపోర్టునుంచి చదివి చెప్పారు. నేనుకూడ ఒక వాక్యం చదువుతాను - Without some picture of what the view of the Indian village may be, the future of rural education cannot be clear. That is the categorical statement of the University Commission. దీని అర్థం ఏమిటి ? గ్రామసీమల future set up ఏవిధంగా ఉంటుంది అనే దానిమీద, ఒక clear understanding, clear perspective ఉంటే, మనం ఆ understanding ను, ఆ perspective ను దృష్టిలో పెట్టుకొని, ఆ విల్లేజియొక్క social setup economic set up, educational set up,

ఆచరణలో పెట్టగలంగాని, లేకపోతే, మన దృష్టి ప్రధాన సమస్యలమీద లోపిస్తే అప్పుడు ఆ పథకం నిర్వీర్యం అవుతుంది, నిరాశ కలిగించే పథకం అవుతుంది. తాత్కాలికంగా ఆశ కల్పించినప్పటికీ, తరువాత అది నిరాశక్రింద intensive గా రాబోతుందని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను – కనుక ఒకచోట concentrate చేసి experiment చేసిన తరువాత నిదానంగా extensive గా తీసుకొని పోవుటకు అవసరమైన పద్ధతిలో దీనికి residential university గా పెట్టమని, దీనిని అమలు జరపడానికి సర్వవిధాల కృషిచేయాలని, దానికి అందరి సహకారం ఉంటుందని చెబుతున్నాను. అప్పుడు అందులో వచ్చే success, failures జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, ఇంకా దానిని extend చేసి affiliate చేసుకొంటే ఉపయోగమా, కాదా అనేది తెల్సుకొనడం న్యాయమని విజ్ఞప్తి చేస్తున్నాను – అప్పుడు దీనిద్వారా అనవసర ఖర్చు ఉండదు, అనవసరంగా బాధాకరమైన results ముందు ముందు చూడటానికి బదులు జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు చేసుకొనుటకు వీలు కలుగుతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను – ఇప్పుడు ఈ యూనివర్శిటీ, యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ ఇచ్చిన స్వరూపములో లేదు. Rural life, ఆ setup దృష్టిలో పెట్టుకొని, ఆ ideology, perspective, దృష్టిలో పెట్టుకొని సెకండరీ స్కూల్సు నుంచి యూనివర్శిటీ స్టేజి వరకు వీటన్నింటిని create చేయాలని చెప్పినది మానుకొని, sudden గా ఈరోజున ఆ life తో సంబంధం లేకుండ, సెకండరీ స్కూల్సుతో సంబంధం లేకుండ, గ్రామాలలో rural set upతో సంబంధం లేకుండ agricultural production ఈ రూపముగా increase చేయగలుగుతామని ప్రభుత్వం ఆలోచించడం చాల అన్యాయమని భావిస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :- అధ్యక్షా, మంత్రిగారు "రూరల్ యూనివర్శిటీ" అని పెట్టటానికి ఒప్పుకొంటే సరే. వారు ఒప్పుకొనే స్థితిలో లేరు. అటువంటప్పుడు యీ ఎగ్రికల్చర్ యూనివర్శిటీకి కనీసం యూనివర్శిటీ స్టేటస్ అయినా ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పుడు యీ యూనివర్శిటీ పరిస్థితి కాలేజీకన్నా పైగా ఉండి,

యూనివర్శిటీకన్నా తక్కువగా ఉంది. అందువల్ల ఇక్కడ బోర్డు ఆఫ్ మేనేజ్ మెంట్ అన్నది తీసివేసి, సెనేట్ అని పెట్టి, దీనికి యూనివర్శిటీ స్టేటస్ ఇస్తే బాగుంటుందని ఉద్దేశపడుతూ యీ సవరణ ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :- అధ్యక్షా, ఈ యూనివర్శిటీ విషయంలో ప్రభుత్వంవారికి, విద్యావేత్తలకు అభిప్రాయాలలో ఒకక్లేష్ వస్తోంది. యునివర్శిటీ గ్రాంట్స్ కమిషన్, రామచంద్రారెడ్డి కమిషన్, ఇంకా ఇతరులు యీ యూనివర్శిటీ ఒకే ఫేకల్టీకోసం ఉంచకూడదని, ఇది వైడ్‌గా వుండాలని, దీనియొక్క జ్ఞానం సమగ్రంగా ఉండాలని చెబుతున్నారు. విద్యావేత్తల అభిప్రాయం ఒకప్రక్క ఆవిధంగా ఉండగా, పంజాబ్, రాజస్థాన్ మరొకచోట, ప్రభుత్వంవారు యీ 'ఎగ్రికల్చరల్ యూనివర్శిటీ' అని తీసుకువచ్చి పెట్టారు. అటువంటి క్లేష్ ఉన్నప్పుడు- ఆ అభిప్రాయాలు దేశంలో ప్రబలంగా ఉన్నప్పుడు, రెండు మూడు సంవత్సరాలబట్టి యీ బిల్లు అనేక దశలలో ఉన్నప్పుడు "యునివర్శిటీ విద్యావేత్తల అభిప్రాయం ఇది అనిగాని, లేక వారి అభిప్రాయం తప్పు అనికాని" దానికి కావలసిన మెటీరియల్ సంపాదించటానికి అవకాశం ఉంది. ఇతర రాష్ట్రాలలో ఏర్పాటు చేసిన ఎగ్రికల్చరల్ యునివర్శిటీస్ అనుభవం ఏమిటో, వాటికి సంబంధించి డేటా అంతా తెప్పించి "ఇదిగో దీనివల్ల యీ ప్రయోజనం పొందాము, యీ విధంగా ఎగ్రికల్చర్ అభివృద్ధి చెందుతున్నది; ఈ విదంగా ఉపయోగంగా ఉంది," అని ఆ డేటా అంతా మనముందు పెట్టినట్లయితే ప్రభుత్వంవారు అవలంబించే పద్ధతి రైటో, విద్యావేత్తలు చెప్పింది రైటో అర్థం అయ్యేది. అటువంటి డేటా ఏమీ లేనప్పుడు, విద్యావేత్తలు చెప్పింది మీరు త్రోసిపుచ్చినపుడు ఆ విద్యావేత్తల అభిప్రాయానికే యీ విద్యా విషయంలో ప్రధానస్థానం ఇవ్వవలసి వస్తుంది. వారి అభిప్రాయాన్నే గౌరవించవలసి ఉంటుంది. ప్రభుత్వం దీనికి ఎగ్రికల్చర్ యునివర్శిటీ అని పేరుపెడితేనే ఇతరుల వద్దనుండి సహాయం వస్తుందనే ఉద్దేశంతో దీనికి యీ విధంగా పేరు పెట్టారని స్పష్టం అవుతుంది. ఒక దశలో దీనిని "రూరల్ యునివర్శిటీ" అనటానికి ప్రభు

త్వము అంగీకరించింది. రామరాము తన అభిప్రాయాలను మార్చుకొన్నారు. ఈ యూనివర్శిటీయొక్క ఔచిత్యాన్ని, రూపాన్ని, చూసినట్లయితే, ఇది మన రూరల్ కండిషన్స్‌కు సంబంధంలేకుండా చాలా వికృతంగా కనుపిస్తున్నది. దాని వికృత రూపం ఎట్లా ఉన్నదో ఒక చిన్న పోలిక చెబితే స్పష్టంగా అర్థం అవుతుంది. భారతీయ నాటకం—కాళిదాసు రచించిన శాకుంతలం నాటకంలో ఆధునికమైన ఎఫెక్ట్సుకోసం ఎక్కడనుండి అయినా ఏమైనా తెప్పించుకొని, ఆయా దృశ్యాలను హైటెన్ చేయటానికి మనం వుపయోగించవచ్చును తప్ప—శకుంతలకు అమెరికన్ వెడింగ్ డ్రెస్‌వేసి, దుష్యంతునికి కౌబాయ్ డ్రస్ వేసినట్లయితే ఎంత వికృతంగా ఉంటుందో, యీ యూనివర్శిటీలో అది తీసుకువచ్చి పెడితే అంతే వికృతంగా ఉంటుంది కనుక ఆ రూరల్ యూనివర్శిటీ అన పదాన్ని అంగీకరిస్తారని నమ్ముతున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి——అధ్యక్షా, వీ టన్నింటికి నేను ఇదివరకే సమాధానం చెప్పాను. ఇది రెసిడెన్షియల్ యూనివర్శిటీ అనగానే దీని పర్పస్ డిఫీట్ అవుతుంది. మొత్తం స్టేటులో యీ అగ్రికల్చర్ ఎడ్యుకేషన్ లో యూనిఫార్మిటీ తీసుకు రావాలనే ఉద్దేశంతో మనం యిది తీసుకు వస్తున్నాము. మనం దీనిని రెసిడెన్షి యల్ యూనివర్సిటీ అంటే, మనం యితర కాలేజీలను దీనికి ఎఫిలియేట్ చేసు కోవడం కష్టమవుతుంది. అవి వేరే యునివర్సిటీ క్రింద పని చేస్తున్నవి. మనం ఆశించిన విధంగా ఒక యూనివర్శిటీ తీసుకు రావటానికి సాధ్యం కాకుండా పోతుంది. కనుక గౌ॥ సభ్యుల సవరణ అంగీకరించ టానికి వీలు లేదు. మనం రిసర్చి పైన ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని తల పెడు తున్నాము. మన రాష్ట్రానికి సంబంధించిన అన్ని విషయాలలో రిసర్చి ఒక్క రాజేంద్ర నగర్ లో ఎట్లా సాధ్య మవుతుంది? మన యాక్టివిటీ రాజేంద్రనగర్‌కు చుట్టూ అయిదు మైళ్లకు కన్‌ఫైన్ చేసు కోవటం జరిగింది. తూర్పు గోదావరి జిల్లాలో కొబ్బరి కాయలు ఉన్నవి. వాటి రిసర్చి చేయటానికి ఇక్కడ ఎట్లా

వీలవుతుంది ? రాయల సీమలో మిలెట్స్ ఉన్నవి. ఒక రాజేంద్ర నగర్ లో మిలెట్స్, కోకోనట్స్, పేడీ, ఇతర అన్ని వస్తువుల గురించి ఒకే కేంద్రం లో రిసర్చి చేయటానికి వీలు లేదు కాబట్టి యీ రిసర్చి స్టేషను లన్నీ యీ యునివర్సిటీ క్రిందకు తెచ్చి, ఆయా ప్రాంతాల్లో సాయిల్ కండిషన్స్, పండించిన పైర్లు రిసర్చి చేసి, అక్కడ ఎగ్రికల్చర్ ప్రొడక్షన్ అభివృద్ధి చేయటానికి టెక్నిక్స్ మనం ఎవాల్వ్ చేయటానికి ముందుకు పోతున్నాము కాబట్టి దీనిని అంగీక రించటానికి వీలు లేదని మనవి చేస్తున్నాను. రూరల్ అన్న పదం పెట్ట మన్నారు. ఇది మా అబ్జక్టయే కాదని మొట్ట మొదట నుండి చెప్పాము. గ్రామాలకు సంబంధించిన అన్ని విధాలైన డెవలప్‌మెంటుకు ఉద్దేశించింది కాదు యిది. ఒక్క ఎగ్రికల్చర్ ఇంప్రూవ్ మెంట్ కొరకు, ఎగ్రికల్చర్ లో వారి ఇన్‌కమ్ ఎక్కువ చేయటం కోసం, ఎగ్రికల్చర్ లో గ్రామస్థులకు నాలెడ్జి అభివృద్ధి చేయటం కోసం ఇది ఉద్దేశింప బడింది కనుక, అది ఒప్పుకోవ టానికి వీలు లేదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker : The question is :

"In sub-clause (1) of clause 3 delete the words 'and for'."

The amendment was negatived.

Mr. Speaker : The question is :

"In sub-clause (1) of clause 3 after the words 'State of Andhra Pradesh' insert the words 'A Residential University'."

The amendment was negatived.

Mr. Speaker . The question is :

"In sub-clause (1) of clause 3 for the words 'Agricultural University' substitute the words 'Rural University'."

The amendment was negatived.

Mr. Speaker : The question is :

"In sub-clause (1) of clause 3 for the words 'Board of Management' substitute the words 'Senate'."

The amendment was declared negatived.

Sri Pillalamarri Venkateswarlu : I demand a division, Sir.

The House divided : Ayes : 31; Noes 81; Neutral: 1.

The amendment was negatived.

Mr. Speaker : The question is :

"That Clause 3 do stand part of the Bill."

The motion was adopted.

Clause 3 was added to the Bill.

CLAUSE 4.

Sri C. Bali Reddy : Sir, I beg to move :

"In clause 4 after the word 'agriculture' insert the word : "forests'."

Mr. Speaker : Amendment moved.

శ్రీ సి. బాలిరెడ్డి:—అధ్యక్షా, వ్యవసాయం ఎంత ముఖ్యమైనదో, యీ ఫారెస్ట్‌లు కూడ అంత ముఖ్యమైనవి. ఈ ఫారెస్టులు గ్రామానికి సంబంధించి చాలా చోట్ల ఉంటాయి. వ్యవసాయం చేసే భూమి ఫారెస్టు మన రాష్ట్రంలో వుంది. ఫారెస్టు కు వ్యవసాయానికి అవినాభావ సంబంధం ఉంది. వ్యవసాయ భూములకు కావసిన సత్తువ, ఆకు అలం యీ ఫారెస్టు నుండి తెచ్చుకోవటం ఉంది. ఫారెస్టు రిసర్చి చేసి, దాని మంచి చెడులు, దాని ఉపయోగాలు తెలుసు కోడానికి "ఎగ్రికల్చర్" డెఫినిషన్ లో ఫారెస్టు కూడ చేరిస్తే బాగుంటుం దనే ఉద్దేశంతో యీ సవరణ ప్రవేశ పెడుతున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి.—అధ్యక్షా, ఫారెస్టు ఎగ్రికల్చర్‌కు సంబంము లేదని ప్రభుత్వ అభిప్రాయంగా తోస్తుంది. అసలు ఫారెస్టు డెవలప్ అయితేనే ఎగ్రి కల్చర్ కూడ డెవలప్ అవుతుంది అన్నది మాకు తెలిసిన నాలెడ్జిని బట్టి అనుకొంటూ వుంటాము. ఎగ్రికల్చర్ డిపార్టు మెంటుకు ఆ నాలెడ్జి వున్నదో లేదో తెలియదు. ఎగ్రికల్చర్ లో ఇన్ని చేర్చిన వారు — చివరకు హోమ్ సైన్సుకు కూడ చేర్చిన వారు—ఫారెస్టును ఎట్లా మరచి పోయారన్నది నాకు సందేహం కలుగుతుంది.

శ్రీ ఎ. బలరామిరెడ్డి—అధ్యక్షా, ఎగ్రికల్చర్ డిపార్టు మెంటుకు సంపూర్ణమైన నాలెడ్జి ఉంది. ఫారమ్ ఫారెస్టు మాత్రం దీనిలో ఇన్‌క్లూడ్ చేశాము, కాని ఫారెస్టు ఎడ్యుకేషన్ సెంట్రల్ సబ్‌జక్టు. వారు ఆక్షేపణ చెప్పినారు. నాకు ఆక్షేపణ లేదు. కాని అది సెంట్రల్ సబ్‌జక్టు. దీనిని యీ యూనివర్సిటీ క్రిందకు తీసుకొని వచ్చేడానికి వీలు లేదని వారు చెప్పినారు. ఇది సెలక్టు కమిటీలో చాలా సుదీర్ఘంగా చర్చించినాము. ఫారమ్ ఫారెస్టు అనే దానిని దీనిలో ఇన్‌క్లూడ్ చేశాము. ఆ ఫారమ్ ఫారెస్టుకు కావలసిన రిసర్చి, దానికి కావలసిన సిబ్బంది వగైరా, దీనిలో ప్రొవైడ్ చేయడానికి ఏర్పాటు చేసి

ఉన్నాము కాబట్టి యీ అమెండుమెంటు ఒప్పుకో టానికి వీలు లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి---అధ్యక్షా, ఫారెస్టు స్టేట్ సబ్జక్టు గాని సెంట్రల్ సబ్జక్టు కాదు. మనకు బడ్జెట్‌లో ఫారెస్టుకు ప్రొవిజన్ ఉంది. మనం బడ్జెట్‌లో ఫారెస్టుకు ఖర్చు పెడు తున్నాము. ఈ ఫారెస్టుకు సంబంధించిన నిర్ణయాలు మనం చేస్తున్నాము. అయినప్పుడు ----- అది సెంట్రల్ సబ్జక్టు ఎలా అవుతుంది?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:---ఫారెస్టు ఎడ్యుకేషన్ సెంట్రల్ సబ్జక్టు.

శ్రీ టి. నాగిరెడ్డి :- Forests, state subject. మనకు budget లో forests కు provision ఉన్నది. Forests కు ఖర్చుపెడుతున్నాము. Forests కు సంబంధించిన నిర్ణయాలు మనం చేస్తున్నాము. అటువంటప్పుడు అది central subject ఎట్లా అవుతుంది?

Sri A. Balarami Reddy : Forests are under us. But Forest Education is under Centre.

Sri T. Nagi Reddy : According to which Constitutional provision? It cannot be so.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :- Forest education is not a central subject కాని చాలనాళ్ళుగా కోయంబత్తూరులో ఒక college, డెహరాడూన్‌లో ఒక college పెట్టి they have centralised it. It is not a Central subject as such. We have a right if we feel like it. Whole State కు ఒక college పెట్టి train up చేస్తే మనం Assistant Conservators కు యిద్దరు ముగ్గురికే appointment యివ్వగలిగింది.

దానికిగాను College run చేయడం it is teriibly expensive. అందు చేత 5, 6 రాష్ట్రాలకు కలిపి ఒక collage పెట్టారు. It is not a central subject. We have a right to do it, but it will be very costly and unnccessery to train up too many forest officers.

Mr. Speaker : The question is :

"In clause 4 after the word 'agriculture' insert the word : 'forests'."

The amendment was negatived.

Mr. Speaker : The question is :

"That clause 4 do stand part of the Bill".

The motion was adopted.

Clause 4 was added to the Bill.

CLAUSE 5.

Sri C. Bali Reddy : Sir, I beg to move :

"In the proviso to clause 5 after the words "members of the' insert the words 'economically weaker section of the population'."

Mr. Speaker : Amendment moved.

శ్రీ సి. బాలిరెడ్డి:— Clause 5 లో ఈ provision లో Scheduled Castes, Backward classes అని చేశారు. గత [illegible]

కుంటాను. ముఖ్యమంత్రి గారు చెప్పారు. Backward. Scheduled Castes అని ఎందుకు ? ఆర్థికంగా ఎవరైతే వెనుకబడి వుంటారో వారినే చేర్చి ఆ ప్రకారంగా తీసుకుంటే బాగా ఉంటుంది. 15 సంవత్సరముల నుంచి అనుసరిస్తున్నాము. ఇప్పుడైనా క్రొత్త పద్ధతిలో తెస్తాము. ఇది national integration కు కూడ దారి తీయదు అని చెప్పినారు. కాబట్టి Backward class, Scheduled Castes. హరిజనులు, ఆది ఆంధ్రులు యివన్నీ లేకుండా ఎవరైతే వెనుకబడి ఉంటారో వారందరికి ఈ సౌకర్యం కలుగ జేయడం బాగా వుంటుందని నేను amendment పెడుతున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—అధ్యక్షా, దీనిలో insert the words ..... 'economically weaker section of the population' అన్నారు. దానికి బదులు socially and educationally backward అని గవర్నమెంటు amendment యిచ్చినాము.

మిస్టర్ స్పీకర్ :—దీనికిగా యిస్తున్నారా ? Please give the amendment.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— ఈ classes కు వర్తించాలని గవర్నమెంటు amendment యిచ్చినాము. అది సరిపోతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :— ఇప్పుడు ఉండే words తీసివేసి పెట్టదలచుకున్నారా? ఉంచిపెట్టదలచు కున్నారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— అవి తీసివేసి.........

శ్రీ టి. నాగిరెడ్డి :— నేను ఒక suggestion చేయదలచుకున్నాను. The University.....

శ్రీ ఎ. బలరామిరెడ్డి :- ఆ words ఉంచి "After the words 'members of the' the words : 'socially and educationally' shall be inserted." అని మేము amendment యిస్తున్నాము.

శ్రీ టి. నాగిరెడ్డి :- Amendment form లో Clause చదివితే నేను uuderstand చేసుకోడానికి ప్రయత్నిస్తాను.

Sri A. Balarami Reddy : Sir, I beg to move :

"In proviso to clause 5, after the words 'members of the', the words 'socially and educationally' shall be inserted".

Mr. Speaker : Amendment moved :

శ్రీ టి. నాగిరెడ్డి:--బాలిరెడ్డి గారు యిచ్చిన amendment వారు చెప్పినట్లుగాక యింకో రూపంలో పెడితే గవర్నమెంటు amendment కన్నా బాగా ఉంటుందేమోనని నా అభిప్రాయం. అవి insert చేస్తే ఈ రూపంలో ఉంటుంది. Provided that the Government may reserve seats in colleges under the University for members of the Backward Classes, the Scheduled Castes and the Scheduled Tribes in accordance with such principles as may, from time to time, be determined by the Government in this behalf and the ecconomically weaker sections of the population" అని పెడితే University ద్వారా విశాలంగా distribute చేయదల్చుకున్నటువంటి, extensive గా infuse చేయదలచుకొన్నటువంటి enthusiasm గాని, technical knowledge గాని, backward sections of the population కు అందడానికి వీలుగా

యూనివర్సిటీ అడ్మిషన్స్‌లో వాళ్ళకు యిచ్చే preference యివ్వగా తరువాత economically backward sections of the population, weaker sections of the population కు కూడ యివ్వడానికి ఆ clause లో చేరిస్తే బాగా ఉంటుందని నా అభిప్రాయం, ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :- ఇది constitution లో కూడ ఉన్నది. దాని వల్ల మేము యిచ్చిన amendment సరిపోతుందని నేను అభిప్రాయం పడుతున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి:-- Scheduled Castes, Scheduled Tribes Backward classes ఉంచుతారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :- అవన్నీ ఉంటాయి.

శ్రీ టి. నాగిరెడ్డి :- అది ఉంచి యిది add చేస్తే బాగా ఉంటుంది.

Mr. Speaker : That will be in addition to what is already there.

Sri C. Bali Reddy : I beg leave of the House to withdraw my amendment N. P. (The amendment was, by leave of the House, withdrawn)

Mr. Speaker : The question is :

"In the proviso to clause 5, after the words 'members of the', the words; 'socially and educationally' shall be inserted". The amendment was adopted.

Mr. Speaker : The question is :

"That clause 5, as amended, do stand part of the Bill".

The motion was adopted.

Clause 5, as amended, was added to the Bill.

CLAUSE 6.

Sri Pillalamarri Venkateswarlu :-Sir, I beg to move:

In sub-clause (b) of clause 6 delete the words : 'in the field and extension programmes'.

Mr. Speaker :-Amendment moved.

Vavilala Gopalakrishnayya:-I beg to move :

1. In sub clause (c) of clause 6 delete the words : 'or in an institution recognised in this behalf by the University as may be prescribed'.

2. Add the following as sub-clause (hh) of clause 6: 'to institute Rural Colleges, Janata Colleges and Peoples Colleges'.

Mr. Speaker :-Amendments moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- అధ్యక్షా, యింతకు ముందే general discussion close చేస్తూ extension ఎందువల్ల ఉండాలి అనే విషయా

గురించి చెప్పారు. గ్రామాల వరకు తీసుకుపోయి extension పెట్టేటటువంటి పద్ధతిలో ఆ University successful గా జరుగుతుందనే ఆశ ఎక్కడా లేదు. University లో వచ్చిన reseaı ch, knowledge నంతా sactter చేయడాని కని. University క్రింద ఒక department, గ్రామగ్రామానికి Extension officers పెట్టేటటువంటి పద్ధతికి దారి తీస్తుంది గాని అంతకంటె ఏమీలేదు. Blocks లో ఉన్న Extension officers ద్వారా గాని. Agriculture department ద్వారా గాని. research యివన్నీ అందింపడానికి వీలు ఉన్నది. ప్రత్యేకంగా Extension programme పెట్టి resarch educaticn ఈ పరిధిని అధిగమించి ఇదంతా చేస్తే departmental work takeup చేయడం అవుతుంది. Education institutions తో ఉండే సంబంధాలు అంతటితో ఆగిపోతాయి. Education and research లో University లో వచ్చిన ఫలితాలు scatter చేయడానికి depaıtment వున్నది. సమితులు ఉన్నాయి. వీటిద్వారా చేయడానికి వీలు ఉంది. ఇది duplicate అవుతుంది తప్ప. అంతకంటే ఎక్కువ ఏమీ ఉండదు. అందువల్ల దీనిలో నుంచి యిది తీసివేయమని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:-14 న " amendment " or in an institution recognised in this behalf by the University, as may be prescribed". అదికూడ వారికే అధికారం ఉంటుంది. సూర్యాపేట area లో agricultural institution ప్రారంభించాలని private enterprise తో ధర్మచందాలు యిచ్చి పెట్టారు. గుంటూరుజిల్లాలో వీరారెడ్డిగారు 500 ఎకరాల పొలం. Agricultural institution పెట్టాలనే అభిప్రాయంతో యిచ్చారు. ఇట్లాంటివాటన్నిటికి University యే కావాలి లేకపోతే లేదు అనే పద్ధతి కాకుండా యితర institutions కూడ ఎప్పుడైనా అవసరం వచ్చి యిచ్చినవానిని దీనిలో చేర్చుకొనే అవకాశం ఉండాలి.

Agricultural గా development కావలసిన సమయంలో గవర్నమెంటు యూనివర్శిటీయే అని కాకుండా వీటికికూడ అవకాశం యివ్వాలి. రెండవది, rural colleges ఉన్నాయి. జనతా colleges ఉన్నాయి. peoples colleges కూడ పెట్టాలని ఉద్దేశ్యం.

శ్రీ టి. నాగిరెడ్డి :- ఇక్కడ ఒకటి చెప్పారు. "To borrow money from the Government of India, any State Government or any other agency". Why this special provision of 'any other agency'? If they begin to borrow money from any other agency on their own accord, will not Government be responsible for the borrowed money? What is the special significance of that special clause?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :- అది వేరే clause కు సంబంధించినది.

శ్రీ టి. నాగిరెడ్డి :- మనం ఈ clause అంతా discuss చేస్తున్నాము. కనుక I want to know the reason......

శ్రీ ఎ. బలరామిరెడ్డి :- ఇతర యూనివర్శిటీలలో అలాంటి provision వున్నది. University కి కావలసిన డబ్బును State Government ద్వారా అయినా సరే, ఇతర సంస్థలనుంచి అయినా సరే borrow చేసుకునే అధికారం ఈ యూనివర్శిటీకి కూడ ఉండాలని పెట్టినాము. ఇతర Universities లో కూడ అలాంటి provision ఉన్నది. ఈ extension విషయాన్ని గూర్చి నేను యిందాక మనవి జేశాను. ఇది కేవలం ఒక ఆడిషన్‌గా వుంటుంది తప్ప దీనికి సర్వీసెస్‌కి ఏమీ సంబంధం లేదు. అంతేగాక, మొదట దీనికి హైదరాబాద్ జిల్లాకు పరిమితం చేస్తున్నామని కూడా మనవి జేశాను. ఇక్కడ సక్సెస్‌ఫుల్‌గా జరిగినట్లయితే అప్పుడు యితర జిల్లాలకు కూడా దానిని వర్తింప జేస్తాము. అందువలన దానిని అంగీకరించడానికి ఏమీ లేదని మనవి జేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :- ఇతర యూనివర్శిటీల ఆక్టులలో కూడా వున్నది అన్నారు. In any University - To the extent I remember, it does not exist either in the Andhra University Act or Shri Venkateswara University Act. Where does it exist, may I know ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :- ఆక్లాజును చర్చించేప్పుడు దానిని తీసుకుందాము. మొదట యిది తీసుకుందాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- కొన్ని institutions వున్నాయి. వాటిని తీసుకొనడానికి ప్రభుత్వానికి యిష్టంలేదా ? నిన్న వాసుదేవరావుగారు కూడా యీ విషయాన్ని గూర్చి చెప్పారు. కొంతమంది కలిసి ఒక institution ను ఏర్పాటు చేస్తారు. అక్కడ పరిశోధన సాగించడానికి ఉద్దేశిస్తారు. అటువంటివాటి విషయంలో ప్రభుత్వంయొక్క వైఖరి ఏమిటి ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :- అది రిసెర్చికి సంబంధించినది. అగ్రికల్చరల్ స్కూల్ స్థాపించి కొంత భూమి యివ్వమని అడిగేమట. కావాలంటే అగ్రికల్చరల్ స్కూలు స్థాపించుకొనవచ్చు. అంతేగాని, రిసెర్చి విభాగాలను ఏర్పాటు చేయాలని కాదు. ఆ గ్రామంలో ఒక అగ్రికల్చరల్ స్కూలు కావాలని వారు కోరినారు. అది పరిశీలనలో వున్నది. అది వేరే విషయం.

Sri T. Nagi Reddy :-We will be coming to clause 6 as well. If the Minister can clarify to the particular clause I am asking, it would be better.

Sri N. Sanjeeva Reddy :- I do not know whether this amendment is found in the other University Acts. But I

think it is a healthy thing. The University is supposed to be an autonomous body.

Except the Government agency......

దానిలో ఏమి తప్పు వుందో నాకు అర్థం కావడం లేదు.

If they can raise any loan or get money for the development of the University, I do not know where the danger lies. Why the Deputy Leader of the Opposition feels any suspicion about it. If he could explain what the danger is, perhaps we could consider it. From our point of view, we feel there is no danger in that. We can borrow privately; for instance for some development scheme, we can borrow money. That option is there. Not that they will not be able to do without it. I am told that amendment is there in some Act. But that apart, I feel it is a healthy thing. It is only an enabling provision. It is good, we have it.

శ్రీ. టి. నాగిరెడ్డి:— అధ్యక్షా! అందులో నాదొక అభ్యంతరమున్నది. ఎందుకంటే— యిటువంటి పెద్ద యూనివర్సిటీలో రిసెర్చి సెంటర్సు ప్రధానమైన పాత్ర నిర్వహిస్తాయి. ఇలాంటి రిసెర్చి సెంటర్సుపై కొంత మొనాపొలీ కలిగిన కొన్ని ప్రయివేట్ యిన్‌స్టిట్యూషన్సు వాటిపై అధికారాన్ని చేజిక్కించుకొనడానికి చేసేప్రయత్నాలు ప్రపంచంలో మనంచూస్తూనే వున్నాం. ఆవిధంగా వారు తమ స్వంత ప్రయోజనాల కొరకు వాటిని వుపయోగించుకొనడానికి ప్రయత్నిస్తుంటారు. ఆ యినిస్టిట్యూషన్ పీఠికి కొంత లోన్ యిచ్చి

గ్రాంట్సు యిచ్చి వారిపై పెత్తనం సంపాదించడానికి ప్రయత్నిస్తుండడం సర్వ సామాన్యంగా ప్రపంచంలో మనం చూస్తున్నదే.

I have no objection if that clause is amended in this manner. "Or any other agency with the consent of the Government of India or any State Government". I do not want the University to take any loan from any one without the consent of the Government of India or State Government.

Sri N. Sanjeeva Reddy :- The control of the Government is there. The University is an autonomous body. How can they control the University. Elected Senators are there; Syndicate Members are there. I do not think there is any scope for that fear that anybody giving any little money will control the University. The Act is there so strong and the control of the Government is there. This Housc has the right to make and unmake the rule.

యూనివర్సిటీ 'ఆటానమస్‌బాడి' అన్నంతమాత్రాన దానిపై గవర్నమెంటుకుగాని, లెజిస్లేచర్‌కుగాని, అధికారమేమీలేదనికాదు. డబ్బుయిచ్చినంత మాత్రాన యునివర్శిటిపై పెత్తనం సంపాదిస్తారని అనుకోవడానికివీలులేదు. యెలక్షన్‌లో 10 లక్షలు యిచ్చినంత మాత్రాన, how can they control the University? The Governament control is there కాబట్టి ఆవిధంగా భయపడవలసిన అవసరమేమీలేదని మనవి చేస్తున్నాను.

Sri T. Nagi Reddy :-Anyway, Sir, for the present, I would not mind one amendment to my speech. Such

thing has not happpended in any country. Even if it has happpeneded anywhere for the simple reason that such a clause did not exist...

ఎవరికైనా ముందు ఓవర్ఆల్ అధారిటీ యిచ్చి, ఆ తరువాత కంట్రోలు చేయడానికి, ప్రయత్నించేబదులు ఈక్లాజులోనే any other agency with the consunt of the State. అని పెట్టడం అవసరం. యూనివర్సిటీ ఎంత అటానమస్‌బాడి అయినప్పటికీ, financial matter కాబట్టి యిందులో దానిని ఏర్పాటు చేయడం అవసరమని, తిరిగి ప్రస్తుతము ఆలోచింప వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:- ఆవిషయమును explain చేశాను, అది అవసరం లేదనుకుంటాను.

Sri T. Nagi Reddy :–So far as this amendment is concerned, if you can give me consent here and now, I would like the deletion of the words "or any other agency" from this clause.

Mr. Speaker:–That amounts to an amendment. Whatever that may be if you feel that it is not a proper thing, you can vote it down. Now you cannot give notice of an amendment. It is too late. If the Government accepts it, that is alright.

Sri N. Sanjeeva Reddy :-Unfourtunately we are not convinced. Otherwise we would have accepted it. My friend may be terribly afraid that American money will be flowiug into the Unive sity and ultimately then will

control the University. I do not think either America or any other country will control any University in India. I do not think America can control through their money either India or any University in India.

Mr. Speaker :–The question is:

In sub-clause (b) of Clause 6 delete the words "in the field and extension programmes".

The amendment was negatived.

Mr. Speaker :–The question is :

In sub-clause (c) of Clause 6 delete the words "or in an institution recognised in this behalf by the University as may be prescribed".

The amendment was negatived.

Mr. Speaker :–The question is :

Add the following as sub-clause (hh) of Clause 6.

"to institute Rural Colleges, Janata Colleges and Peoples Colleges.

The amendment was negatived.

Mr. Speaker :–The question is :

"That Clause 6 do stand part of the Bill".

The motion was adopted.

Clause 6 was added to the Bill.

CLAUSE 7.

Mr. Speaker :–The question is:

"That Clause 7 do stand part of the Bill."

The motion was adopted.

Clause 7 was added to the Bill.

CLAUSE 8.

Sri Vavilala Gopalakrishnaiah :–Sir, I beg to move:

In sub-clause (1) of Clause 8 after the words "Government shall" insert the words "suo motu or by representation".

Sri. T. K. R. Sarma :–Sir, I beg to move:

In sub-clause (1) of Clause 8 after the words "any matter" insert the words "other than matters connected with the functions of the academic council".

In sub-clause (3) of Clause 8 delete the words "or give such direction" and "and fix a time limit......to the Government".

Sri Vavilala Gopalakrishnaiah :–Sir, I beg to move:

In sub-clause (3) of Clause 8 for the words "within the time so fixed" substitute the words "within three months".

Sri A. Sarveswara Rao :-Sir, I beg to move :

Add the following as sub-clause (4) of Clause 8.

"The report of the inspection and of the direction issued by the State Government as a result of such inspection shall be laid on the Table of each House of the State Legislature.'

Mr. Speaker :-Amendments moved.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు:—అధ్యక్షా! ఈ అమెండుమెంటు ఎవరికీ యిబ్బంది కరమైన దేమి కాదు. కాస్త ఆలోచించి చూస్తే ప్రభుత్వమే దీనిని ప్రవేశపెట్టి వుండేది. ఇది ఫెయిల్ అయింది తప్ప కానషస్‌గా ప్రభుత్వం ఒమిట్ చేసిందని కాదు. ముఖ్యమంత్రిగారు దీనితో తప్పకుండా ఏకీభవించడానికి అవకాశమున్నది. ప్రభుత్వానికి ఆయా యూనివర్శిటీల కాలేజీలలోని ఆస్తుల వ్యవహారంలో సంబంధం కలుగజేసు కొనడానికి. యిన్‌స్పెక్ట్ చేయడానికి ఎంక్వయిరీ చేయడానికి అవకాశ ముంటుంది. ఆ యినస్పెక్షన్ రిపోర్టు. ఆడిటెయిల్స్ యిది సుప్రీంబాడీ గనుక, యీ పదిమంది చెవిలో వేస్తే బాగుంటుందని కోరడం తప్ప యింకేమీ కాదు. ఇది రాజస్థాన్ యాక్టులో కూడ వున్నది. దీనిని అంగీకరించడానికి వారికి అభ్యంతర ముండదని ఆశిస్తున్నాము.

శ్రీ టి. కె. ఆర్. శర్మ:—మా అమెండుమెంటు ఒకటి వున్నది.

"The Government shall have the right to cause an inspection to be made by such person or authority, as they

may direct, of the affairs and properties of, the University, or any college or institution maintained by, or affiliated to, the University, and to cause an enquiry to be made in respect of any matter connected therewith." అకడమిక్ కౌన్సిల్ నిర్వహించే ఫంక్షన్స్‌లో ప్రభుత్వం జోక్యం కలిగి యుండడం సక్రిమైనపద్ధతి కాదని నేను అభిప్రాయపడుతున్నాను. అందువలన అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాల హద్దువరకు అధికారాలను ప్రభుత్వం పూనుకొని అకడిమిక్ కౌన్సిల్ వ్యవహారములో జోక్యం కలుగజేసుకోకుండా వుండేనిమిత్తం యీఅమెండుమెంటు తీసుకు రావడం జరుగుతున్నది. ప్రభుత్వంవారు దీనిని అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:--The Government shall have the right అన్నప్పుడు *suo motu* or by representation ఎవరైనా చెప్పినా అనేది ఒకటివుండాలి. Within the time so fixed అన్నారు. 3 నెలలలోగా అడిగినప్పటికీ రిపోర్టు వచ్చేటట్లుచేస్తే కొంత restricted గా వుంటుం దని యిచ్చాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:--Existing provision లోనే *suo motu* or by representation అని వున్నది. కాబట్టి అది అంగీకరించ డానికి వీలు లేదు.

శ్రీ టి. నాగిరెడ్డి:—సర్వేశ్వరరావు గారిది చాల simple thing, అంగీక రించవచ్చు.

Sri N. Sanjeeva Reddy :– It is not provided anywhere, Sir. Some specialist-some scientist gives a technical report to the University. I do not know how it is working

in Rajasthan. If they are happy about it, certainly we can do it latter on. We need not bind the University now.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులు:- రాజస్థాన్ ఆక్టులో వున్నది.

శ్రీ యస్. సంజీవ రెడ్డి:--నాకు తెలియదు. తెలిసి కాదనలేదు. ఇవి technical reports. Specialised, Scientists వస్తారు. ఇప్పుడు యిక్కడ పెట్టేకాగితాలు చదువుకోడానికి భారంగావుంది. ఇంక యూనివర్శిటీలను technical reports కూడా పెట్టాలంటే........

We have to see-how it is working. If they are very happy about it, we can do it later on. We need not bind the University now.

శ్రీ టి. నాగి రెడ్డి:--ముఖ్యమంత్రిగారు కొంచెం పొరపాటు పడినట్టున్నారు. Technical reports కాదు.

శ్రీ యస్. సంజీవ రెడ్డి:--ఏరిపోర్టు అయినాకావచ్చు అన్నివస్తాయి. ఏ కాగితం రాకపోయినా రేపు complaint వస్తుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:--"Except technical reports" అని పెట్టుదాము.

శ్రీ యస్. సంజీవ రెడ్డి:--ఏమీవద్దు.

Mr. Speaker: The question is:

In sub-clause (1) of Clause 8 after the words "Government shall" insert the words "*suo motu*" or by representation."

The amendment was negatived.

Mr. Speaker : The question is:

In sub-clause (1) of Clause 8 after the words "any matter" insert the words "other than matters connected with the functions of the academic council."

The amendment was negatived.

Mr. Speaker : The question is:

In sub-clause (3) of clause 8 delete the words "or give such direction" and "fix a time limit ..to the Government".

The amendment was negatived.

Mr. Speaker : The question is :

In sub-clause (3) of Clause 8 for the words "within the time so fixed" substitute the words "within three months".

The amendment was negatived.

Mr. Speaker : The question is :

Add the following as sub-clause (4) of Clause 8.

"The report of the inspection and of the direction issued by the State Government as a result of such inspection shall be laid on the Table of each House of the State Legislature."

The amendment was negatived.

Mr. Speaker : The question is:

"That Clause 8 do stand part of the Bill."

The motion was adopted.

Clause 8 was added to the Bill.

CLAUSE 9

Mr. Speaker : There are two amendments to Clause 9.

Shri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move:
Delete items (iv) to (ix) of Clause 9.

Shri Pillalamarri Venkateswarlu : Sir, I beg to move:
Delete item (iv) of Clause 9.

Mr. Speaker : Amendments moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, మేము amendments క్లాజు యిచ్చాము. వాటిని కలపడంవల్ల ఓట్ తీసుకోవడంలో యిబ్బంది వస్తుంది. వాటిని ఒక్కొక్క దానినే separate చేయవలసిన అవసరంవుంది.

Mr. Speaker ; You have given notice of one amendment. Your amendment is to delete items (iv) to (ix) of Clause 9. So you have given the amendment to all the items (iv) to (ix). I will put them all to vote.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులు:—ఇందులో comptroller అనేవరకు తీసివేయా లన్నాము. [illegible]

cotmproller 2 prosts ఒకటిగానే నిర్వహించడానికి enabling provision వున్నది. అలాంటప్పుడు ప్రత్యేకంగా comptroller వుండవలసిన అవసరంలేదు. ముఖ్యమంత్రిగారు యిదివరకు ఆక్టులోనైనా వుండాలని అడిగి లేదంటే తీసేశారు. ఇందులోని యీ comptroller అనేది ప్రత్యేకంగా వచ్చింది. ఇతనిని తొలగించాలి, దీనివల్ల కేవలం ఆఫీసర్లసంఖ్య పెంచడంతప్ప ఉపయోగంలేదు. లెక్కలు చూడ టానికి ఏ పెర్రిజరరునో వేయవచ్చు. దానికి ఆఫీసరు rank లో యీయన వుండ నక్కర లేదు. కాబట్టి తీసివేయాలని ఆలోచిస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:-ఈ comptroller అనేది new university for the U. P. Agricultural University అనే పేరుతో యిచ్చిన రిపోర్టులో వుంది.

"In the early American institutions, the growth of business management was slow. The president was expected to do all the work including the business end.

However as the Colleges began to grow, it soon became a department that one man could not deal with the problem both education and business. It became necessary for the President to delegate some of the functions, both business and education, This was the beginning of the Comptroller or Business Manager whose function was to look after the business affairs of the college as assistant to the president.

అక్కడ రిజిష్ట్రారు లేదు. ప్రెసిడెంటు వుండేవారిని Vice Chancellor అంటు న్నాము. వారికి కంట్రోలరు వున్నాడు. Accounts examine చేయుడానికి Lands grant college నుంచి వచ్చిన పదం. దానికి ప్రత్యేకంగా function

లేదు. మనకు రిజిష్ట్రారున్నారు. మన యూనివర్శిటీలు పనిచేస్తున్నాయి. అతను education side, accounts side చూస్తున్నాడు. Administration కూడ చూస్తున్నాడు. ఇప్పుడు వచ్చే యూనివర్శిటీ చిన్నది గాని పెద్దది కాదు. కొన్నాళ్ళపాటు రిజిష్ట్రారు, కంట్రోలరు ఒకరే వుండేటట్లు చేశాము అన్నారు. 3 సం॥ ల వరకు అటుల వుంటుంది. ఆ తరువాత యింకొకరు రావడానికి అవకాశ ముంటుంది. ఈ ఆఫీసరు superfluos అవుతాడు expenditure ఎక్కువ అవుతుంది. చాలా చిక్కులు వస్తాయి. అందువల్ల రిజిష్ట్రారునువుంచి కంట్రోలరను తీసివేయాలి కాబట్టి మొదట సెలక్టు కమిటీలో తీసివేయడానికి అంగీకరించారు. ఇప్పుడు సెలక్టు కమిటీ adopt చేసింది. 3 years కాదు. అసలే అవసరం లేదని చెబుతున్నారు. Dean of student affairs అని ఒకరున్నారు. Students ఎంత మంది వుంటారు ? వారికి ప్రత్యేకించి డీన్ ఎందుకు ? ఈ డీన్‌కు, రిజిష్ట్రారుకు వైస్ చాన్సలర్‌కు యిచ్చేటంత జీతమిస్తారు. ఇదివరకు professors వుండేవారు, ఇప్పుడు Dean of various Faculties అన్నారు. ఈ డీన్సు ఎందుకో తెలియదు. మద్రాసులో Medical college కు సంబంధించి Dean వున్నారు. General hospital సంతనూ ఆయన control చేస్తారు. అంత work యిక్కడ వున్నదా ? Dean అంటే పెద్ద Faculty, atmosphere వుండి, I. A. S. officers ను, State మొత్తాన్ని మించిన అధికారం కలిగిన వారుగా వుంటారు. Director of Agriculture ను తీసేస్తున్నాము. యింకొక డైరక్టరును అక్కడ పెడుతున్నాము. Agricultural Extensions డీన్సుక్రింద వుండగా డైరక్టరు ఎందుకు? State కు చెందిన అగ్రికల్చర్ ఫారమ్సు, రీసెర్చి స్టేషన్సు........యివన్నీ వారికే యిస్తున్నాము కనుక యిది academic గా కాకుండా అన్నం adminstration అవుతుంది. మన ఉద్దేశం academic and research కాని administration కాదు. కాబట్టి యింకొక Director

of cxtensions ఎందుకు ? Faculties అయితే professers ను వుంచు కోవచ్చు. ఇది world లో, ఇండియా మొత్తంలోను వున్న పాట్రన్. దీనివల్ల ఎక్కువడబ్బు ఖర్చు అవుతుంది కాబట్టి తీసేయాలి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:—ఈ colleges అన్నీ residential colleges. Students welfare చూడటానికి discipline maintain చేయడానికి ఒక డీన్ అవసరమని భావిస్తున్నాము. దానివల్ల ప్రమాదంగా ఖర్చుఅయి; యూనివర్శిటీ చెడిపోయేదేమీ లేదని మనవిచేస్తున్నాను. యూనివర్శిటీ ఆదాయం ఎక్కువైనప్పుడు financial aspects చూడడం కోసం కంప్ట్రోలరు ఉండాలని ఉద్దేశం చాము. అంతవరకు రిజిష్ట్రారు చూచుతుంటాడు. కార్యభారం పెరిగినప్పుడు కంప్ట్రోలరును ప్రత్యేకంగా వేసుకుంటాం అనుకున్నాం గాని........

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇండియాలో 32 యూనివర్శిటీలున్నాయి. అన్నిటిలోను........

శ్రీ ఎ. బలరామిరెడ్డి:—అదేప్రకారం పెట్టుకోవాలని ఎక్కడ ఉన్నది ? ఈ amendment అంగీకరించ డానికి వీలులేదని చెబుతున్నాను.

శ్రీ ఎస్. వంజీవరెడ్డి:—గోపాలకృష్ణయ్య గారు చెబుతూ మూడు సంవత్సరాలవరకు రిజిష్ట్రారు కంప్ట్రోలరుగా వుండ డానికి వీలుంటుంది అన్నారు. If the University considers that it is not necessary, they can continue for 10 years. Financial matters రిజిష్ట్రారు చూసుకోవడానికి కష్టం కావచ్చును. Registrar is more for academic matters. కంప్ట్రోలరు వుండటం అవసరం అనుకుంటే పెట్టుకోవచ్చును. Registrar is for academic matters. They can put together both the parts in one man and

continue him till eternity. If they want both the jobs to be done by one person, the provision is there.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మూడు సంవత్సరాలు ఎక్కడ నుంచి వచ్చింది అంటున్నారు. క్రిందటి తడవ మూడు సంవత్సరముల వరకు adjustment చేద్దాం అని సెలక్టు కమిటీలో అనుకున్నారు. ముఖ్య మంత్రిగారు అట్లా ఉండవచ్చు నంటే మాకు ఏమి అభ్యంతరం ?

శ్రీ ఎన్. సంజీవ రెడ్డి:—Act pass చేసినతరువాత మన చేతులలో లేదు. That becomes an autonomus body. We shall leave it to the University to decide.

Mr. Speaker: The question is:

Delete Item (iv) of Clause 9.

The amendment was negatived.

Mr. Speaker: The question is:

Delete Item (v) of Clause 9.

The amendment was negatived.

Mr. Speaker: The question is:

Delete item (vi) of Clause 9.

The amendment was negatived.

Mr. Speaker: The question is:

Delete Item (vii) of clause 9.

The amendment was negatived.

Mr. Speaker : The question is:

Delete Item (viii) of Clause 9.

The amendment was negatived.

Mr. Speaker : The question is:

Delete Item (ix) of Clause 9.

The amendment was negatived.

Mr. Speaker : The question is:

That Clause 9 do stand part of the Bill.

The motion was adopted.

Clause 9 wast added to the Bill.

CLAUSE 10.

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move:

"Delete Clause 10."

Sri A. Sarveswara Rao : Sir, I beg to move:

In clause 10 for the word "Governor" substitute the words "Chief Justice, High Court".

Mr. Speaker: Amendments moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:--వెనుక యూనివర్శిటీ వైస్ ఛాన్సెలర్లను ఎన్నుకొనేవారు. ఇపుడు క్రొత్తపద్ధతిలో nomination pattern ఉంది. ఈ సవరణ ఉద్దేశం వైస్ ఛాన్సెలరును nominate చేయకుండా ఎలక్షన్ పెట్టాలని.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:--ఈ క్లాజులో గవర్నరును ఛాన్సెలరుగా పెట్టాము. గోపాలకృష్ణయ్య గారు చెప్పినట్లు ఈ క్లాజును delete చేస్తే chancellor గా ఎవరు ఉంటారు ?

Mr. Speaker: The question is:

"In Clause 10 for the word "Governor" substitute the words "Chief Justice, High Court".

The amendment was negatived.

Mr. Speaker: The question is:

Delete clause 10 ".

The amendment was negatived.

Mr. Speaker: The question is:

"That Clause 10 do stand part of the Bill."

The motion was adopted.

